రానున్న ఎన్నికల్లో వైసిపికి ఒక్కస్థానం కూడా దక్కదు

జోస్యం చెప్పిన మంత్రి వీరాంజనేయులు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: రానున్న ఎన్నికలలో వైసీపీ పార్టీకి రాష్ట్రంలో ఒక్క స్థానము కూడా దక్కదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల వీరాంజనేయులు జోష్యం చెప్పారు. శనివారం స్థానిక శాసనసభ్యులు బోనెల. విజయ్ చంద్ర తో కలసి పట్టణంలోని 30 వార్డు, ఒకటో వార్డు లో సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల అభిప్రాయాలను అడిగారు భవిష్యత్తులో చేపట్టబోయే పనులు గురించి ప్రజల నుండి సమాచారం సేకరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ గత ఏడాది కాలంలో పెన్షన్ పెంపు తల్లికి వందనం గ్యాస్ సబ్సిడీ అన్నా క్యాంటీన్ నాణ్యమైన మధ్యాహ్న భోజనం సన్న బియ్యం పంపిణీ వంటి ఎన్నో కార్యక్రమాలు అమలు చేసినట్లు వెల్లడించారు త్వరలోనే మరిన్ని పథకాలు అమలు చేయ నున్నట్లు తెలియజేశారు. నగరిలో ప్రజల ఖాతరు చేయకపోవడంతో మాజీ మంత్రి రోజా ఇక్కడికి వచ్చి తప్పుడు ప్రచారం చేస్తుందని విమర్శించారు 154 నుంచి 11 సీట్లకు పరిమితం చేసిన వైసీపీలో పశ్చాత్తాపం లేదని వచ్చే ఎన్నికల్లో ఒక్క సీటు కూడా పార్టీ గెలవదని హెచ్చరించారు. ఎమ్మెల్యే విజయ్ చంద్ర మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి పాలన పట్ల ప్రజలందరూ ఎంతో సంతోషంగా ఉండాలని ప్రజల్లో గందరగోళం సృష్టించడానికి వైసిపి కుట్ర చేస్తూ ఉందని మండిపడ్డారు.గతంలో ఎన్నడు లేని విధంగా అభివృద్ధి సంక్షేమం రెండు కల్లుగా పాలన సాగుతోందని వెల్లడించారు. తల్లికి వందనం పెన్షన్ పెంపు అన్నా క్యాంటీన్ నాణ్యమైన మధ్యాహ్న భోజనం సన్న బియ్యం పంపిణీ వంటి పథకాలు అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే విజయ్ చంద్ర స్పష్టం చేశారు.

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రికి ఎస్పీ సాదర స్వాగతం

విశాలాంధ్ర-పార్వతీపురం: రాష్ట్ర సాంఘిక సంక్షేమం, దివ్యాంగ, సీనియర్ సిటిజన్ సంక్షేమం, సచివాలయశాఖల మంత్రి డాక్టర్ డోలా బాలవీరాంజ నేయస్వామి జిల్లా పర్యటనకు శనివారం విచ్చేసిన సందర్భంగా పార్వతీపురం అతిథిగృహం వద్ద జిల్లా ఎస్పీ ఎస్ వి మాధవ్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి సాదర స్వాగతం తెలిపారు. కొద్ది సేపు మాట్లాడారు.

గెస్ట్ ఫ్యాకల్టీ కై 15న ఇంటర్వ్యూ

విశాలాంధ్ర-సీతానగరం: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న షార్ట్ హ్యాండ్ జూనియర్ అధ్యాపకులు పోస్టును గెస్ట్ ఫ్యాకల్టీ ప్రాతిపదికన భర్తీచేయడానికి అర్హతగల ఆసక్తిగల అభ్యర్థులు కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయం నందు దరఖాస్తుతో పాటు విద్యార్హతల ధృవపత్రాలను ఈనెల 14లోగా అందజేయాలని ప్రిన్సిపాల్ ఎల్ దాలినాయుడు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈనెల 15న పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఉన్న ఆడిటోరియంలో జరగనున్న ఇంటర్వ్యూలకు హాజరుకావాలని ఒక ప్రకటనలో తెలిపారు.

రేపు ప్రభుత్వ పింఛనుదారుల సమావేశం

15న పింఛనుదారులతో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా

విశాలాంధ్ర-బెలగాం: పార్వతీపురం మన్యం జిల్లా పరిధిలో గల పింఛనుదారుల సమావేశాన్ని మే, జూన్ నెలల్లో వేసవి తాపంవలన సెలవులు ప్రకటించి జూలై నెలలో ప్రవేశించిన కారణంగా యధావిధిగా ఈనెల 14వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు స్థానిక బెలగాం రైతు బజారు వెనకగల పింఛనర్ల సంఘ భవనంలో సమావేశం జరుగునని అసోసియేషన్ కార్యదర్శి దొడ్లంకి గణపతిరావు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ పింఛనర్ల సంఘం పిలుపు మేరకు 15వ తేదీ మంగళవారం ఉదయం 10 గం.ల నుండి మధ్యాహ్నం 1 గం. వరకు పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ప్రభుత్వంనుండి పింఛనర్లకు న్యాయపరంగా రావలసిన ఆర్థికపరమైన అంశముల గూర్చి ధర్నా నిర్వహించబడునని ఆయన తెలిపారు. కావునా పై రెండు కార్యక్రమాలకు పింఛను దారులందరూ ముఖ్యంగా నూతనంగా పదవీవిరమణ చేసిన ఫింఛనుదారులు అందరూ హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయం చేయవలసినదిగా కోరారు.

700 బస్తాలు పీడీఎస్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర -పాచిపెంట: మండలంలో గల పికోనవలస వద్దగల అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద 700 పిడిఎస్ బియ్యం బస్తాలను విజిలెన్స్ అధికారులు మెరుపు దాడి నిర్వహించి పట్టుకున్నట్లు తెలిపారు. విజిలెన్స్ అధికారి బి. ప్రసాదరావు వారి ఆదేశాల మేరకు విజిలెన్స్, రెవెన్యూ అధికార్లు పార్వతీపురం మన్యం జిల్లా, పాచిపెంట మండలం పి కోనవలస చెక్ పోస్ట్ వద్ద ఆకస్మిక వాహన తనిఖీలు శనివారం నిర్వహించారు. ఈ వాహన తనిఖీలలో కొత్తూరు మండలం కదుమ గ్రామం నుండి ఒడిశా రాష్ట్రం (నవరంగాపూర్) కు పిడిఎస్ బియ్యంతో నిండిన ఏపీ39- యు యు-4289 ప్రయాణిస్తున్న లారీ ను తనిఖీ చేయగా వాహనం నందు దాదాపు రూ. 15,83,400/- విలువ గల 34,800 కిలోల బరువున్న 700 బస్తాల పిడిఎస్ బియ్యం ను కదుమ గ్రామం నకు చెందినరైస్ మిల్ ఓనర్ గోవింద రావు అక్రమంగా రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. విచారణలో పైన పేర్కొన్న పిడిఎస్ బియ్యం కొత్తూరు మండలం, కదుమ గ్రామంలోని తెల్ల కార్డు లబ్దిదారుల నుండి సేకరించి ఒడిశా రాష్ట్రంలోని నవరంగాపూర్ నందు అమ్ముతామని లారీ డ్రైవరు తెలియజేసినట్లు విజిలెన్స్ మరియు రెవెన్యూ అధికారులు తెలిపారు. అంతట విజిలెన్స్ అధికారులు 700 బస్తాల పిడిఎస్ బియ్యం మరియు లారీ ను స్వాధీనం చేసుకుని సిఎస్‌డిటికి అప్పగించడం జరిగినది మరియు ఈసీ చట్టం 1955 లో ని 6(ఎ) &7(1) సెక్షన్ల కింద గోవింద రావు మరియు మానేపల్లి వెంకటేష్ (వాహన డ్రైవర్) ల పై కేసులు నమోదు చేయమని మరియు అవసరమైన క్రిమినల్ చర్యలు తీసుకోమని సిఎస్‌డిటి కి తెలియచేయడం అయింది. పై తనిఖిలలో విజిలెన్స్ అధికారులు ఇన్స్పెక్టర్ సింహాచలం, సబ్ ఇన్స్పెక్టర్ రామా రావు, పోలీస్ కానిస్టేబుళ్లు పురుషోత్తమ, తిరుపతి రావు రెవెన్యూ శాఖ అధికారి హేమలత, తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలపై దృష్టిసారించాలి

మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: మున్సి పాలిటీలోని 30 వార్డుల పరిధిలో గల చెరువుల ఆక్రమణలపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్లానింగ్ అధికారులకి, సిబ్బందికి మున్సిపల్ కమిషనర్ సీహెచ్. వెంకటేశ్వర్లు ఆదేశించారు.కార్యాలయంలో ప్రణాళిక విభాగం అధికారి వెంకట నారాయణ,సచివాల యాల ప్లానింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. రెవెన్యూ,మున్సిపల్ మాస్టర్ ప్లానింగ్ నిబంధనలకు వ్యతిరేకంగా చెరువు గట్లపై ఉన్న అక్రమ కట్టడాలపై పూర్తిస్థాయిలో వివరాలు సేకరించిరెండు వారాల్లోగా నివేదికను అందజేయాలన్నారు. అనుమతులు లేకుండా నిర్మాణాలు జరిగితే వెంటనే సంబంధిత యజమానులపై చర్యలు తీసుకోవాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వాణిజ్య సముదాయాల నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేయరాదని స్పష్టం చేశారు.

గెస్ట్ ఫ్యాకల్టీ నియామకానికై ప్రకటన

విశాలాంధ్ర-బెలగాం: పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న ఫిషరీస్ (ఒకేషనల్) జూనియర్ అధ్యాపకులు పోస్ట్ ను గెస్ట్ ఫ్యాకల్టీ ప్రాతిపదికన భర్తీ చేయబడునని కళాశాల ప్రిన్సిపాల్ ఆకుల రాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత గల ఆసక్తిగల అభ్యర్థులు కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయం నందు దరఖాస్తుతో పాటు విద్యార్హతల ధ్రువపత్రాలను ఈనెల 14వ తేదీ మధ్యాహ్నం రెండు గంటల లోపల సమర్పించవలెనని, దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఉన్న ఆడిటోరియంలో ఈనెల 15వ తేదీన ఉదయం 11 గంటలకు నిర్వహించు ఇంటర్వ్యూకు హాజరు కావలెనని తెలిపారు. సూచించబడిన సమయం కంటే ఆలస్యంగా అందిన దరఖాస్తులు స్వీకరించబడవని, ఇంటర్వ్యూకు హాజరుకాని అభ్యర్థుల అభ్యర్థిత్వం రద్దు చేయబడు తుందని కళాశాల ప్రిన్సిపాల్ రాజు తెలిపారు.

విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలి

విద్యార్థులకు సైకిళ్ళ పంపిణీలో మంత్రి సంధ్యారాణి

విశాలాంధ్ర -సాలూరు: విద్యార్థులు చదువుపై దృష్టిసారించి ప్రయోజకులు కావాలని మంత్రి సంధ్యారాణి అన్నారు. శనివారం మండలంలో బాగువలస జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల లో ప్రధానో పాధ్యాయులు వెంకటరావు, వీకే యూనివర్సల్ ఫ్యామిలీ ఫౌండేషన్ సంస్థ వారు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి సంధ్యారాణి విచ్చేశారు.ఈ సందర్భంగా మంత్రి సంధ్యారాణి, వీకే యూనివర్సల్ ఫ్యామిలీ ఫౌండేషన్ సంస్థ వారు సమకూర్చిన సైకిళ్ళను విద్యార్థులకు అందజేశారు.అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశం లో ఆమె మాట్లాడారు.ప్రస్తుత రోజుల్లో పిల్లలు సెల్‌ఫోన్‌కి బానిసలవుతున్నారని ఆ అలవాటును విడనాడా లన్నారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. విద్యార్థుల చదువుతో పాటు,క్రీడలు,సాంకేతిక అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. పాఠశాలలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. సున్నాలు వేసి చాలా ఏళ్ళయినట్లు కనిపిస్తుందని చూసేందుకు బాగోలేదన్నారు. ఉపాధ్యాయులు వీటిపై దృష్టిపెట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు.అవసరమైతే గ్రామస్థుల సహాయం తీసుకోవాలని లేదా ప్రభుత్వం తరుపున తానే శుభ్రం చేయిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆమెతో పాటు మండల పార్టీ అధ్యక్షుడు ఆముదాల.పరమేష్,డిఈఓ రాజ్‌కుమార్, ఉపాధ్యాయులు, సీనియర్ నాయకులు మత్స శ్యాం, ఆముజూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర -జియ్యమ్మవలస: మండలంలో గల చినమేరంగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పౌర శాస్త్రం(సివిక్స్) పాఠ్యాంశానికి సంబంధించి గెస్ట్ లెక్చరర్ పోస్ట్ కు దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ సవరపు రమణ తెలియజేశారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 14వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు. కాదా అనుభవం ఉన్నవారికి ముఖ్య ప్రాధాన్యత ఇవ్వబడు తుందని అన్నారు. వచ్చిన దరఖాస్తులను అదేరోజు సాయంత్రం కళాశాలలోనే స్క్రూట్‌ని చేయబడు తుందని అన్నారు. వీటిని జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషనల్ కార్యాలయానికి పంపబడతాయని అన్నారు 15వ తేదీ ఉదయం 11గంటలకు పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆడిటోరియంలో డి ఐ ఈ ఓ ఆధ్వర్యంలో ఈ ఎంపిక ప్రక్రియ జరుగుతుందని అన్నారు.

లచ్చయ్యపేట ఎన్‌సిఎస్ షుగర్స్ కర్మాగారంలో చోరీ!

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని లచ్చయ్యపేట ఎన్ సి ఎస్ చక్కెర కర్మాగారంలో రాత్రిపూట దొంగతనాలు జరిగి విలువైన వస్తువులు తరలిపోతున్నాయని శ్రీరామ సుగర్ మిల్స్ లేబర్ యూనియన్ కార్మికులు వాపోతున్నారు. ఎన్‌సిఎస్ చక్కెర కర్మాగారం గతఐదేళ్లుగా మూతపడిన సంగతి తెలిసిందే. అటువంటి ఈ కర్మాగారంలో గతంలో రెండుకోట్లు విలువచేసే మెయిన్ ట్రాన్స్ ఫారంలో విలువైన పార్టులు, ఆయిలు, కాపర్ వగైరా వంటిని దొంగిలించబడినవని, దీనిపై యూనియన్ పరంగా సీతానగరం పోలీసు స్టేషన్లో పిర్యాదుచేసిన పోలీసులు దృష్టి సారించలేదని వాపోయారు. స్థానిక ఎమ్మెల్యేకు కూడా విషయాన్ని తెలియజేశామని, ఎమ్మెల్యేకూడా పోలీసులకు పలుసార్లు చెప్పిన ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. మరోసారి గతవారం రోజుల క్రితం పవర్ ప్లాంట్ లో మెయిన్ కీబోర్డ్ యొక్క విలువైన పార్టులు సుమారు 3నుండి 4 లక్షలు విలువ గలవి దొంగిలించబడినవని కార్మిక సంఘ నాయకులు తెలిపారు. దీనిపై ఎన్ సి ఎల్ టి కోర్టు న్యాయవాదికి ఈ మెయిల్ ద్వారా తెలియ పర్చడం జరిగినదన్నారు. కంపెనీలోవిలువైన వస్తువులు దొంగలిస్తే ఏ కంపెనీ కూడా టెండర్ వేయడానికి ముందుకు రారని,యీకంపెనీని ఎలా తీసుకుంటారని కార్మికులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికే కార్మికులలో 16 మంది చనిపోయిన,వారికి ఏరకమైన సెటిల్‌మెంటు జరగలేద న్నారు. ఎన్‌సీఎల్ టి కోర్టు ద్వారా రిటైరైన 52 మంది కార్మికులకు కూడా ఏరకమైన సెటిల్ మెంటు జరగకపోవడం వలన నానా యిబ్బందులు పడుచున్నామన్నారు. రెండు రోజుల క్రితం లోపల పనిచేయుచున్న కార్మికులు, సెక్యూరిటి ఒకరిపై ఒకరు కంపెనీ మేనేజర్ సూర్యనారాయణ సమక్షంలో బురద జల్లుకున్నారన్నారు. ఇప్పటికయినా కార్మికులందరికీ న్యాయం చేయాలని, ఫ్యాక్టరీలో ఇకముందు ఏ వస్తువులు పోకుండా తగిన సెక్యూరిటీని ఏర్పాటుచేసి కర్మాగారం బయటనున్న సుమారు 264 మంది కార్మికులకు న్యాయం చేయాలని శ్రీరామా షుగర్ మిల్స్ లేబర్ యూనియన్ నాయకులు, కార్మికులు విజ్ఞప్తి చేస్తున్నారు. దీంతో పాటు కర్మాగారంలో గతంలో దొంగతనం జరిగిన తీరుపై, ఇటీవల దొంగతనం జరిగిన తీరుపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

కబ్జాదారుల చేతుల్లో ప్రభుత్వ భూములు

సిపిఐ

నోరు మెదపని అధికారులు..!

ప్రభుత్వ భూముల ఆక్రమణలపై స్పందించాలి

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు: అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రమైన పాడేరు రోజు రోజుకు అబివృద్ధి చెందుతున్న తరుణం లో పెద్ద ఎత్తున ప్రభుత్వ భూమి కబ్జాదారులు పెరిగారని సిపిఐ జిల్లా నాయకులు జల్లి రాజబాబు ఆవేదన వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లాలో ప్రధానంగా పాడేరు పట్టణం లో గొంధూరు దగ్గర నుండి మొదలుకొని చింతల మీద వరకు రోడ్డుకు ఇరువైపులా ప్రభుత్వ స్థలాలు ఉన్న గుడివాడ, లోచలి పుట్టు,తలారిసింగి, చుంద్రుపుట్,కుమ్మరిపుట్,సిల్వర్ నగర్ వంటి ప్రాంతాలలో 90శాతం వరకు కబ్జా దారుల చేతుల్లోకి వెళ్ళిపోయాయి అని అన్నారు. జిల్లా లో పాడేరు కేంద్రం అయిన నుండి మరింతగా కబ్జాలు భారీఎత్తున జరుగుతున్న పాడేరు మండల రెవెన్యూ అధికారులు కళ్ళకు గంతలు కట్టుకొని తమ విధులు నిర్వహిస్తున్నారని విమర్శించారు. ఈ తరుణంలో జిల్లా కలెక్టర్ ప్రభుత్వ భూముల ఆక్రమణ సహించమని, కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారికి నోటీసులు ఇచ్చి ప్రభుత్వ భూములు కాపాడాలని పెద్ద ఎత్తున ఓదరగొట్టే ప్రసంగాలు చేస్తున్నారే తప్ప, అది కార్యరూపం దాల్చలేదని అన్నారు. ప్రభుత్వ భూములు పరిరక్షించడం అనే అంశం పత్రికా ప్రకటనకి మాత్రమే పరిమితమా అని ప్రశ్నించారు. ప్రభుత్వ భూములని కాపాడతారా కబ్జాదారుల కి కట్టబెడతారా అనేది జిల్లా కలెక్టర్ ఆలోచించ వలసి ఉందన్నారు. ఎక్కడైనా ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని ఒక ఫిర్యాదు వస్తే అప్పటికప్పుడు తాత్కాలికంగా నోటీసులు ఇచ్చి నిర్మాణాలు చేపట్టడానికి వీలులేదని మండల రెవెన్యూ అధికారులు రెండు లేదా మూడు రోజులు నిర్మాణాల ఆపిన ఆ తర్వాత కబ్జాదారులు ఇచ్చిన ముడుపులకు దాసోహమై కబ్జాదారుల నిర్మాణాలకు దగ్గర ఉండే ఏమి తెలియనట్టు సహకరిస్తున్నారని ఆరోపించారు. మండల రెవెన్యూ అధికారులు. మండల రెవెన్యూ అధికారుల సలహా మేరకే ప్రభుత్వ సెలవు దినాల్లో నిర్మాణాలకు పూర్తిచేసుకోమని ఏంవచ్చినా మేము చూసుకుంటా మని భరోసా ఇవ్వడంతో ప్రభుత్వ సెలవుదినాల్లోనే పెద్ద ఎత్తున నిర్మాణాలు చేపట్టుతున్నారని దీంతో అధికారుల వైఖరి స్పష్టం అవుతుందని చెప్పారు. దీనికి అనేక ఉదాహరణలు లేకపోలేదని ఆయన అన్నారు. మరోవైపు కలెక్టర్ ప్రెస్ మీట్ ల పట్ల అధికారులు స్పందించడం లేదా.. ఆయన ఆదేశాలు లెక్కచేయడం లేదా లేకుంటే కలెక్టర్‌కి తెలిసే ఈ కబ్జాలు జరుగుతున్నాయా అనే అనుమానాలు తలెత్తుతున్నాయన్నారు. నేటికీ ప్రభుత్వభూములు కబ్జాదారులకి ఎంత మందికి అక్రమ నిర్మాణాలు తొలగించాలని నోటీసులు ఇచ్చారు,ఎంతంది భూములలో ప్రభుత్వ భూమి అని బోర్డులు పెట్టారు.అలా నోటీసులు ఇచ్చిన మరియు ప్రభుత్వ భూమి అని బోర్డు లు పెట్టిన స్థలాలు నేటికి ఏ విధంగా ఉన్నాయో కలెక్టర్ పరిశీలించాలని కోరారు. కబ్జా దారులు పై ఎటువంటి చట్టపరమైన చర్యలు తీసుకున్నారో,ఎంతమంది పై చర్యలు తీసుకున్నారో స్పష్టంగా ప్రజలకు తెలియజేయాలని ఆయన సూచించారు. కలెక్టర్, రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంపై తక్షణమే స్పందించాలని, లేదంటే సిపిఐ ఆధ్వర్యం లో ప్రభుత్వ భూముల పరిరక్షణ కై పోరాటాలు నిర్వహించటానికి వెనుకాడబోమని రాజబాబు స్పష్టం చేశారు.

ప్రధాన సెంటర్ లో డ్రైనేజీలు నిర్మించాలి : సీపీఐ

విశాలాంధ్ర-దుంబ్రిగుడ: మండల కేంద్రం దుంబ్రిగుడ మూడు రోడ్ల కూడలి వద్ద ప్రధాన సెంటర్ లో డ్రైనేజీ నిర్మించాలని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కె. సింహాచలం డిమాండ్ చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ప్రధాన సెంటర్ లో డ్రైనేజీలు లేకపోవడం వల్ల వర్షాలు కురిసినప్పుడు వరద నీరంతా దుకాణాల వైపు, గృహాలవైపు వరద నీరు చొచ్చుకొస్తుందని చెప్పారు. దీంతో చెత్తాచెదారాలు పేరుకుపోతున్నాయని చెప్పారు. డ్రైనేజీలు నిర్మాణాలు లేక వరద నీరుతో పలు అవస్థలు పడవలసిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై పంచాయతీ అధికారులు దృష్టి పెట్టి మండల కేంద్రం ప్రధాన సెంటర్ తో పాటు అనేక చోట్ల కూడా వరదనీరు అరికట్టేందుకు డ్రైనేజీలు నిర్మించాలని డిమాండ్ చేశారు.

బస్సును ఢీ కొట్టిన బైక్ ముగ్గురికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర -రాజవొమ్మంగి: రాజవొమ్మంగి మండల వట్టిగెడ్డ గ్రామ సమీపంలో ఉదయం రంపచోడవరం నుంచి పాడేరు వెళ్ళే బస్సును బైక్ ఢీ కొట్టడంతో ముగ్గురు యువకులు తీవ్ర గాయాలపాలయ్యారు, అక్కడే ఉన్న స్థానికులు 108 కి సమాచారం అందించి క్షతగాత్రులను రాజవొమ్మంగి పిహెచ్సికి తరలించారు. వైద్యులు ప్రాథమిక చికిత్స చేసి, మెరుగైన చికిత్స కొరకు నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేశారు.

వరద సహాయక చర్యలు పరిశీలించిన ఐటిడిఏ పిఓ

విశాలాంధ్ర -వి.ఆర్.పురం: అల్లూరి సీతారామరాజు జిల్లా మండల పరిధిలోని పలు గ్రామాలకు వెళ్లే రహదారిపై నీరు చేరింది. శనివారం మధ్యాహ్నం నాటికి చింతరేగుపల్లి కన్నాయిగూడెం రోడ్డుపైకి నీరు చేరి రాకపోకలు నిలిచిపోయాయి. పలు గ్రామాలకు సత్సంబంధాలు తెగిపోయాయి. ప్రతి ఏడు వచ్చే వరదల కారణంగా ముంపు మండలాల్లోని అనేకగ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకుంటున్నాయి. అందుకు సంబంధించిన ఏర్పాట్లను స్వయంగా పరిశీలించడానికి చింతూరు ఐటీడీఏ పీవో అపూర్వ భరత్ శనివారం విఆర్ పురం తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఉన్నటువంటి రిహాబిటేషన్ సెంటర్లను అయినా స్వయంగా పరిశీలించారు. కార్యక్రమంలో తహసిల్దార్ సరస్వతి, ఎస్సై సంతోష్ కుమార్ , డిప్యూటీ డిఎంహెచ్ఓ పుల్లయ్య ,స్వచంద సేవా సంస్థ అధినేత ఉండవల్లి గాంధీ బాబు, జి.సి.సి. మేనేజర్, ఆర్‌డబ్ల్యుఎఇ, రేఖపల్లి సెక్రెటరీ,ప్రభుత్వ వైద్యులు అనిల్, వెలుగు, పోలీసు ,రెవిన్యూ, సచివాలయం, సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్త పార్టీ కోసం నిరంతరం కృషి చేయాలి

ఎన్నికల పరిశీలకుడు రాంబాబు

విశాలాంధ -దుంబ్రిగుడ: ప్రతి కార్యకర్త తెలుగుదేశం పార్టీ కోసం నిరంతరం కృషి చేయాలని ఎన్నికల పరిశీలకుడు రాంబాబు అన్నారు. మండలంలోని లైగండ, అరమ, కంద్రుం పంచాయతీలలో తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షుడు సుబ్బారావు ఆధ్వర్యంలో మూడు పంచాయతీలలో ఎన్నికల పరిశీలకుడు రాంబాబు మండల కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ టిఎన్టియుసి అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి స్వామి, టీడీపీ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు లేరన్న సాకుతో సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల తరలించడం సరికాదు

విశాలాంధ్ర-సీలేరు: అల్లూరి సీతారామరాజు జిల్లా ఈ గిరిజన ప్రాంతం చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానానికి అనుబంధంగా కొనసాగుతున్న సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో జాయిన్ అవటం లేదనే సాకుతో సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను ఆచార్య ఎన్‌జి.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం వారు రద్దు చేయడం సరికాదని అల్లూరి సీతారామరాజు జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి కారే శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రంగాలలో వెనుకబడిన ఈ ప్రాంతంలో ఉన్న ఈ ఒక్క సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను రద్దు చేయడం సరికాదని, ఈ నిర్ణయాన్ని ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం వారు పునరాలోచించుకొని చింతపల్లిలోనే సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నో ఏళ్ళుగా గత ప్రభుత్వాలు ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని లక్ష్యంతో ఇటువంటి సంస్థలు స్థాపిస్తే ఇప్పుడున్న ప్రభుత్వ అధికారులు రకరకాల సాకులతో ఉన్న వాటిని తరలిస్తామనడం సరికాదన్నారు. ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న ఇలాంటి ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ సంస్థలను ఒకటి ఒకటి తరలించకొనిపోవడం సరికాదని అన్నారు. ఇటీవల అల్లూరి సీతారామరాజు జిల్లాను జిల్లా కలెక్టర్ సేంద్రీయ వ్యవసాయ సాగు జిల్లాగా ప్రకటించిన నేపథ్యంలో చింతపల్లిలో సేంద్రీయ వ్యసాయ పాలిటెక్నిక్ కళాశాల కొనసాగిస్తే వ్యవసాయ దారులకు ఎంతో ఉపయోగకారంగా ఉంటుందని, కావున జిల్లా పరిపాలన అధికారులు ఆచార్య ఎన్‌జి.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం అధికారులు, రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి చింతపల్లిలో సేంద్రీయ వ్యసాయ పాలిటెక్నిక్ కళాశాల కొనసాగేలా చర్యలు తీసుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం కండి

పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకటరమణ

మండల సమితి నూతన కార్యదర్శిగా నాలుగవసారి ఎన్నికైన పీట్ల పోతురాజు

విశాలాంధ్ర-చింతపల్లి:రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలకు సమా యత్తం కావాలని సిపిఐ పార్టీ శ్రేణులకు ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలేపల్లి వెంకటరమణ దిశ నిర్దేశం చేశారు. ఆ పార్టీ 23వ మండల మహాసభ స్థానిక గిరిజన ఉద్యోగ భవన్ లో ఆ పార్టీ మండల కార్యదర్శి పేట్ల పోతురాజు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలేపల్లి వెంకటరమణ అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణల ఆధ్వర్యంలో 17 మందితో మండల సమితిని ఏర్పాటు చేశారు. వీరిలో పేట్ల పోతురాజు ను నాలుగోసారి మండల కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయనతోపాటు సహాయ కార్యదర్శులుగా పోత్తూరు చిన్నారావు, ఎర్రబొమ్మల ఎంపీటీసీ సభ్యుడు సెగ్గే సత్తిబాబులు, మిగిలినవారు సమితి సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ముందుగా మండల కార్యదర్శిగా నాలుగవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన పీట్ల పోతురాజును వారి కార్యవర్గాన్ని అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ మన్యప్రాంతంలో పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేం దుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. మన్య ప్రాంతంలో సిపిఐ పార్టీకి నేటికీ ఆదరణ తగ్గలేదన్నారు. అధికారంలో ఉన్న ప్రభుత్వాలు తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాల పై ప్రతిక్షణం సిపిఐ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. పార్టీ ఉద్యమాల వలననే ఈ ప్రాంతంలో చాలామందికి భూమిని కల్పించడంతోపాటు గ్రామాల ఏర్పాటుకు సిపిఐ పార్టీ కృషి చేసిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ ఎర్రబొమ్మల ఎంపీటీసీ సభ్యుడు సెగ్గే సత్తిబాబు, పోత్తూరు చిన్నారావు, షేక్ రెహ్మాన్ (బుజ్జి) గంజారి రమణ, గెమ్మెల కుజ్జన్న, బాలన్న, సేందేరి రాంబాబు, గొల్లోరి కామేశ్వరరావు, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

గిడ్డి ఈశ్వరిపై నియోజక వర్గం తెలుగు తమ్ములు అసహనం..?

ఇంచార్జ్ తీరు మారకపోవడం తో మూకుమ్మడి రాజీనామాలకు సిద్ధం ...

విశాలాంధ్ర బ్యూరో- పాడేరు : పాడేరు నియోజక వర్గంలో తెదేపా తమ్ముల పరిస్థితి అయోమయం, ఆగమ్య గోచరంగా మారింది. ఇటు నియోజక వర్గం ఇంచార్జీ గిడ్డి ఈశ్వరి వ్యహార శైలి రోజు రోజుకు దిగజారుదు రాజకీయంగా మారిపోతుంది. మరో వైపు నూతనగా పార్టీలో వచ్చిన నాయకులు, సీనియర్ నాయకులు కూడా ఎవరి దారి వారిది అనట్లు వ్యవహరిస్తూ పార్టీ కేడర్ లో గందర గోళం సృష్టిస్తూ ఎవరి దారి వారు చూసుకొంటూ కార్యక్రమం చేస్తున్నారు. దీంతో పార్టీ కేడర్ ఎవరి వెనక వేళ్లలో, ఎవరితో కలిసి పని చేయలో అర్థం కాక సతమతం అవుతున్నారు. నియోజక వర్గం ఇంచార్జీ గిడ్డి ఈశ్వరి ఎవరి నీ కలుపుకోకుండా తన మానాన తాను ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ తనకు అనుకూల నేతలు, నాయకులను మాత్రమే తన దగ్గర ఉంచుకుంటూ కార్యక్రమాలకు వెళ్ళడం దుమారం లేపుతుంది. ఆమె వ్యహార శైలి నచ్చక ఇప్పటికే రాజీనామా లు చేయడానికి సిద్ధం అవుతోన్నట్లు తెలిసింది. ప్రధానంగా సంస్థాగత ఎన్నికల్లో దృష్టిలో పెట్టుకొని అధిష్టానం ప్రతి మండలంలో ఒక పరిశీలకున్ని నియామకాలు చేస్తూ పంపింది. ఇక్కడే అసలు కదా మొదలైంది. వాస్తవానికి పరిశీలకులు గ్రామ పంచాయతీ కేంద్రంలో మాత్రమే అధ్యక్ష, కార్యదర్శులు తో పాటు 10మందిని నియామకాలు చేయాల్సి ఉన్నపటికీకూడా అదేమీ కాదని ఇంచార్జీ గిడ్డి ఈశ్వరి పరిశీలకులను నేను ఇచ్చిన వారికి మాత్రమే నియామకాలు చేయాలని హుకుం జారిచేయడంతో ఆమె ఆదేశాల మేరకు అమలుచేస్తూ అదికూడా అధ్యక్షులు, కార్యదర్శులతో పాటు 10మంది నీ నియామకాలు జరగాల్సిన కేంద్రంలో జరగ నివ్వకుండా ఎక్కడో ఒక చోట కూర్చొని జాబితా తయారుచేసి అందజేసే పనిగట్టారు. ఉదాహరణకు పాడేరు మండల కేంద్రంలో చూస్తే ఇరడపల్లి పంచాయతీ లో జరగాల్సి ఉండగా బొక్కెలు లో కూర్చొని జాబితా తయారు చేశారు. వనుగుపల్లిలో జరగాల్సినది బిరిమిసా లలో చింతలవీది, జి.ముంచంగిపుట్టు లో జరగాల్సినది కమిటీ నియామ కాలను కుమ్మరిపుట్లో ఇంచార్జీ గృహమందు కూర్చొని జాబితా తయారు చేశారు. చింతపల్లి మండలంలో జరగాల్సిన మండల అధ్యక్షుడు, కార్యదర్శి నియామ కాలను చింతపల్లిలో కాదని ఇంచార్జీ గృహమందు కూర్చొని నియామకలు చేశారు. జి. మాడుగుల మండలం లో జరగాల్సిన కమిటీ ఎన్నికలను ఇదే విధంగా చేయాలని ప్రయత్నం చేస్తున్నట్లు తెలిసి జి. మాడుగుల మండలం తెదేపా నాయకులు,కార్యకర్తలు ఇంచార్జీ వ్యహార శైలి నచ్చక ఆందోళన వ్యక్తం చేశారు. అవసరమనుకుంటే రాజీనామాలు చేయడానికి కూడా వెనుకాడబో మని పెద్దఎత్తున ఆందోళన చేశారు. దీంతో తాత్కాలికంగా వాయిదా వేసే పరిస్థితి నెలకొంది. వారి ఆందోళనతో ఇంచార్జీ వ్యహార శైలి మరోసారి బట్టబయలు అయింది. కాగా నియోజకవర్గంలో తెదేపా నాయకులు కుమ్ములాట మరో సారి బట్టబయలు అయింది. అనడంతో ఏ మాత్రం సందేహమే లేదని చెప్పకతప్పదు. ఇదే ధోరణి లో వెళ్తే పాడేరు నియోజక వర్గంలో తెదేపా జెండా కు గడ్డు కాలం తపదని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా తమ పంతాలు విడనాడి సౌఖ్యంగా అందరూ కలిసి పని చేస్తారో...? లేక ఇదే ధోరణి తో ముందుకు పోతారో వేచి చూడాల్సిఉంటుంది.

సాంఘిక సంక్షేమశాఖామంత్రికి ఘన స్వాగతం

విశాలాంధ్ర-పార్వతీపురం: రాష్ట్ర సాంఘిక సంక్షేమం, దివ్యాంగ, సీనియర్ సిటిజన్ సంక్షేమం, సచివాలయశాఖల మంత్రి డాక్టర్ డోలా బాలవీరాంజ నేయస్వామి జిల్లా పర్యటనకు శనివారం మొదటిసారి వచ్చిన సందర్భంగా పార్వతీపురం అతిథి గృహంలో మంత్రికి పార్వతీపురం శాసన సభ్యులు బోనెల విజయ చంద్ర, జిల్లా రెవిన్యూ అధికారి కె హేమలత, ఇంచార్జి జిల్లాసాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి ఇఅప్పన్న, విజయనగరం జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి ఎం. అన్నపూర్ణ, ఎస్ సి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం వెంకటేశ్వరరావు, పలువురు అధికారులు, టీడీపీనేతలు ఘన స్వాగతం పలికారు.

సాంఘిక సంక్షేమశాఖ మంత్రికి బోకేను అందజేసిన ఉమ్మడి జిల్లాల గురుకులాల కోఆర్డినేటర్ రూపావతి

విశాలాంధ్ర-సీతానగరం: రాష్ట్ర సాంఘిక సంక్షేమం, దివ్యాంగ, సీనియర్ సిటిజన్ సంక్షేమం, సచివాలయశాఖల మంత్రి డాక్టర్ డోలా బాలవీరాంజ నేయస్వామి పార్వతీపురం మన్యం జిల్లా పర్యటనకు శనివారం విచ్చేసిన సందర్భంగా ఉమ్మడి జిల్లాల సాంఘిక సంక్షేమశాఖ గురుకులాల కోఆర్డినేటర్ రూపావతి, గురుకులాల ప్రిన్సిపాళ్లు, వసతిగృహ సంక్షేమ శాఖ అధికారులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చెంలను అందజేసి సాధర స్వాగతం తెలిపారు. ఈకార్యక్రమంలో మంత్రితో పాటు ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర కూడా ఉన్నారు. ఇదిలాఉండగా మండలంలోని జోగం పేటలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులాన్ని ఉమ్మడిజిల్లా సమన్వయకర్త రూపావతి శనివారం ఆకస్మికంగా సందర్శించారు. కళాశాలలో,పాఠశాలలో జరిగిన అడ్మిషన్లపైన, ఇటీవల నిర్వహించిన పేరెంట్స్ కమిటీపై, ఉపాధ్యాయులు విద్యార్థుల హాజరుపైన, మెనూ తదితర అంశాలను పరిశీలించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఈశ్వరరావు అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గౌడు వీధిలో వైద్య శిబిరం...

విశాలాంధ్ర-కురుపాం: కురుపాం గౌడువీధిలో రావాడ రామభద్ర పురం పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ చీకటి శంకరరావు ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి రోగులకు మందులు సరఫరా చేశారు. జ్వరాలపై అవగాహన పరిచారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. అందరికీ మలేరియా పరీక్షలు నిర్వహించమని ఎటువంటి మలేరియా పాజిటివ్ లు రాలేదని, ప్రస్తుతం సీజనల్ వ్యాధులు మాత్రమే ఉన్నాయని అన్నారు. వైరల్ జరాలు ఉన్న ప్రాంతంలో ఇంటింటికి వైద్య సిబ్బంది చేత సర్వే నిర్వహిస్తున్న మన్నారు ఇటువంటి వ్యాధులు వచ్చిన ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించుకోవాలన్నారు.

పాపమ్మవలస, మరిపివలస, గుచ్చిమి గ్రామాల్లో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమాలు

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని పాపమ్మవలస, సూరంపేట చిన్నారాయుడుపేట, మరిపివలస, గుచ్చిమి, దాన్న సీతారాంపురం గ్రామాల్లో సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు టీడీపీ నాయకులు తెలిపారు. ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆదేశాలు,సూచనతోలుఇంటింటికి వెళ్లి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం గూర్చి, ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు గూర్చి వివరించామని ఆయా గ్రామాల టీడీపీ క్రియాశీలక నాయకులు మరడాన గౌరునాయుడు, బొంగు సురేష్,జక్కువకీరునాయుడు, మద్రాపు సత్యనారాయణ, తాన్న సత్యనారాయణ,పెంట శ్రీనివాసరావు, పెంట భాను,బూరి రామినాయుడు,మద్రాపు యోగేశ్వరరావు,గుప్తా, బూరాడ చిరంజీవి, మరిశర్ల సంజీవి నాయుడు, దాసరి శ్రీనివాసరావు,మరిపి సత్యనారాయణ తదితరులు తెలిపారు.గ్రామంలోని ఇంటింటికీవెళ్ళి తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, దీపం పథకం తదితర కార్యక్రమాలు గూర్చి వివరిస్తున్నట్లు తెలిపారు.

స్కూల్ యాజమాన్యం పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర -పార్వతీపురం టౌన్: పట్టణంలో గల శ్రీకృష్ణ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకో వాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భం గా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టి అఖిల్, కే రాజు మాట్లాడుతూ ట్యూషన్ పేరుతో విద్యార్థుల దగ్గర నుంచి వేలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తు ప్రభుత్వ అనుమతి లేకుండా ట్యూషన్ సెంటర్ పెట్టుకోవడం ఎంతవరకు కరెక్ట్ అన్నారు. విద్యార్థులతో మాట్లాడడానికి అవకాశం ఇమ్మంటే మీరెవరు అసలు అంటూ ఎస్ఎఫ్ఐ నాయకులు బయటకు తోసి వేయడానికి ప్రయత్నించడంతో అక్కడ తోపులాట జరిగిందని, కావున ఉన్నత అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు, అదేవిధంగా శ్రీకృష్ణ స్కూల్ పేరుతో స్కూల్ హాస్టల్ నడిపిస్తు న్నారు, అదేవిధంగా హాస్టల్ కి పర్మిషన్స్ ఉన్నాయా అని అడిగితే ఆ స్కూల్ యాజమాన్యం ఆ హాస్టల్ కి మాకు ఎటువంటి సంబంధం లేదని ఆ హాస్టల్ వార్డెన్ కి అడిగితేమో నేను వార్డెన్ గా ఉన్నాను కానీ నాకు హాస్టల్ గురించి ఎటువంటి విషయం తెలియదని ఆయన అంటున్నారు, అలాగే హాస్టల్లో విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులతో మాట్లాడితే భోజనం సరిపడినంత పెట్టడం లేదన్నారు. కావున సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అనుమతులు లేని శ్రీకృష్ణ స్కూల్ హాస్టల్ ని చర్యలు తీసుకోవాలని, అలాగే జిల్లాలో ఇలాంటి పర్మిషన్ లేని స్కూల్ హాస్టల్స్ ని తమ దృష్టిలో కి తీసుకొని ఉన్నత అధికారులు సందర్శించి చర్యలు తీసుకోవాలని, డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో (ఎస్ఎఫ్ఐ) జిల్లా ఉపాధ్యక్షులు హెచ్. సింహాచలం, కె. డేవిడ్, పార్వతీపురం టౌన్ అధ్యక్షులు ఎం.సంజీవ్, టౌన్ కమిటీ సభ్యులు సాయి, చందు, అది, కూర్మారావు, విద్యార్థులు తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయునికి సత్కారం

విశాలాంధ్ర-బెలగాం: పార్వతీపురం మన్యం జిల్లా బలిజిపేట మండలం మిర్తివలస ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేసి బదిలీపై వెళ్లిన మజ్జి శేషగిరిరావు ఎస్జీటీ, జి. సుధారాణి ఎంటిఎస్ టీచర్లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పువ్వల ధనంజయరావు అధ్యక్షతన ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ముందుగా పాఠశాల గేట్ నుండి ఉపాధ్యాయులను కుటుంబ సమేతంగా పుష్పాలు ఉపాధ్యాయులపై జల్లుతూ స్వాగతంనకు సంబంధించిన పాటలు పాడుతూ స్వాగతించారు. వేదిక పైకి అతిధులను ఆహ్వానించగా గ్రామస్తులందరూ కూడా వేదిక ముందు ఆసీనులయ్యారు. అతిథులుగా మిర్తివలస గ్రామ సర్పంచ్ డి. భాస్కరరావు మాజీ సర్పంచ్లు ఎస్. రామారావు, జి. గంగయ్య స్థానిక డిపిఈపి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. చంద్రశేఖర రావు, వలగల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. రాంబాబు ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ బలిజిపేట మండల శాఖ ప్రధాన కార్యదర్శి ఆర్.ఫకీర్ నాయుడు పాల్గొన్నారు. అందరూ ఉపాధ్యాయులు చేసిన సేవలను కొనియాడారు. ఒకప్పటి పాఠశాల పరిస్థితులు ఈ ఉపాధ్యాయులు వచ్చిన తర్వాత చేసిన అభివృద్ధిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు అంగన్వాడీ సిబ్బంది మధ్యాహ్న భోజన పథక సిబ్బంది సచివాలయ సిబ్బంది ఆరోగ్య సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయులు ఎస్. శ్రీనివాసరావు, వై. శ్రీనివాసరావు, జి.రామారావు, ఎం.భవాని శారద, ఎం. శారదాదేవి,, కె. కరుణ కుమారి, కృష్ణవేణి, త్రివేణి, విజయ, పాఠశాల చైర్మన్ ఎస్. అప్పయ్య, మాజీ చైర్మన్ సీతారాం, ప్రగడ సూర్యనారాయణ, గ్రామస్తులంతా పాల్గొని సన్మాన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు.

ఐటిడిఏ పీఓ అపూర్వ భరత్ చింతూరు డివిజన్‌లో సుడిగాలి పర్యటన

విశాలాంధ్ర-చింతూరు : చింతూరు డివిజన్ లో ఐటిడిఏ పిఓ అపూర్వ భరత్ శనివారం సుడిగాలి పర్యటన చేశారు. గోదావరి వరద పెరుగుతున్న సందర్భంగా కూనవరం, వి ఆర్ పురం మండలంలోని వివిధ ఫ్లడ్ రిలీఫ్ సెంటర్స్, ప్రైమరీ హెల్త్ సెంటర్స్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ సందర్శించడం జరిగినది. మొదట ఐ టీ డి ఏ ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్ కుటూరు ప్రైమరీ హెల్త్ సెంటర్ సందర్శించి అక్కడ ప్రస్తుతం ఉన్న మందులు వరుస క్రమంలో స్వయంగా చెక్ చేయటం జరిగినది. అదేవిధంగా ఈ సంవత్సరం గోదావరి శబరి వరదలుకు డాక్టర్స్ అందరూ అందుబాటులో ఉంచాలని డిప్యూటీ పుల్లయ్య ను ఆదేశించారు. రేగులపాడు, అభిచర్ల, లింగాపురం, కూటూరు, పేదర్కూరు, చినర్కూరు, కొండరాజు పేట పంచాయితీల జనాభాకు వరద సమయంలో ఎంతో ఉపయోగపడుతుందని అదే విధంగా కుటూరు పీహెచ్సీ కు జెనరేటర్ ను త్వరలో ఏర్పాటు చేయటం జరుగుతుందని చెప్పారు. కుటూరు పీహెచ్సీ ఇంటెర్నెట్ సదు పాయం కల్పించడం ద్వారా అత్యవసర సమయంలో సమాచారం చేరవేయడానికి ఉపయోగపడుతుందని ప్రాజెక్టు అధికారి పేర్కొన్నారు. పీహెచ్సీ పరిసరాలను గమనించిన ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ చింతూరు ఆసుపత్రి ఆవరణంలో పరిసరాలను వెంటనే శుభ్రం చేయాలని సదరు విలేజ్ రెవెన్యూ అధికారి వారిని ఆదేశించడం జరిగినది. కుటూరు గ్రామంలో ఉన్న జి సి సి గోడౌన్ లో ముందస్తుగా బియ్యం స్టాక్ ఉంచి 5 పంచాయతీలకు వరద సమయంలో పంపిణీ చేయటం కోసం ఏర్పాటు చేయాలని పౌర సరఫరాల వారిని ఆదేశించడం అయినది. తదుపరి చినర్కూరు గ్రామం నందు ఉన్న ఒపెన్ ఏరియాలో ఉన్న ఫ్లడ్ రిలీఫ్ సెంటర్స్ ను సందర్శించడం జరిగినది అక్కడ ప్రజా ప్రతినిధులు తో మాట్లాడుతూ అడిగిన అదనపు బోర్స్, సోలార్ లైట్లు, బియ్యం అడ్వాన్స్ స్టాక్, రోడ్లు వంటి వాటి గురించి చర్చించడం జరిగినది. తరువాత వెలుగు గోడౌన్ కోతులగుట్ట లో సందర్శించి అడ్వాన్స్ స్టాక్ పెట్టాలని పౌర సరఫరాల వారిని ఆదేశించడం జరిగినది. కోతులగుట్ట నందు ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రాజెక్ట్ అధికారి ఐటిడిఏ సందర్శించి ఫ్లడ్ సమయంలో కావలసిన సదుపాయాలు గురించి ఆసుపత్రి సూపరింటెంట్ వారిని అడిగి తెలుసుకున్నారు. డాక్టర్స్ కొరత ఉన్నదని సూపరింటెంట్ చెప్పగా అడ్డతీగల,చింతూరు నుండి ఇద్దరు డాక్టర్లు ను నియమించడం జరుగుతుందని చెప్పారు.పైడి గూడెం నందు రిజర్వ్ ఫారెస్ట్ ఒపెన్ ఫీల్డ్ ఏరియా లో ఫ్లడ్ రిలీఫ్ సెంటర్స్ పరిశీలించడం జరిగినది. ఈ ఫ్లడ్ రిలీఫ్ సెంటర్స్ నందు ఒక 800 నుండి 1000 కుటుంబాలు నివాసం ఉండవచ్చని, ఇక్కడ ఒకటి లేదా రెండు హ్యాండ్ బోర్స్ అవసరం ఉందని ఆర్డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఇంజనీర్,చెప్పినారు. ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ఫారెస్ట్ అధికారుల అనుమతితో బోర్స్ ఏర్పాటు చేయటం జరుగుతుందని చెప్పారు. తహసీల్దార్, కూనవరం మండలం కార్యాలయంలో కంట్రీ బోట్స్ ఓనర్స్ తో పి ఓ సమావేశం అయి వరద సమయంలో సమర్థవంతంగా పని చేయటానికి వారికి కావలిసిన సదుపాయాలు గురించి అడిగి తెలుసు కున్నారు. విఆర్ పురం మండలంలోని రేఖపల్లి పీహెచ్సీ ను సందర్శించి స్టాకు తనిఖీ చేయటం జరిగినది. రేఖపల్లి లో ఏర్పాటు చేసుకున్న ఫ్లడ్ రిలీఫ్ సెంటర్స్ ను పరిశీలించి త్వరలో బరకాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అక్కడే ఉన్న గోడౌన్ పరిశీలించి యుద్ధ ప్రాతిపదికన తాత్కా లికంగా షీట్స్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. తదుపరి అన్నవరం బ్రిడ్జి నందు ఈ సంవత్సరం బ్రిడ్జి కి ఇరు వైపుల రాడ్స్ తో పెద్ద పెద్ద రోప్స్ ఏర్పాటు చేస్తామని ఇది ఏర్పాటు చేయటం వలన వర్షపు నీరు బ్రిడ్జి మీద పారుతున్నపుడు జనం బ్రిడ్జి దాటటానికి వీలుగా ఉంటుందని పేర్కొన్నారు. పెద్ద మట్టపల్లి గ్రామం లో ఉన్న వైద్య ఉప కేంద్రం లో వరద ల సమయంలో తగినంత మందులు, ఒక డాక్టర్ ను ఉంచాలని డిప్యూటీ పుల్లయ్య ను ఆదేశించారు. ఈ ఉపకేంద్రంకు ఒక ఫ్రిడ్జ్ ను మంజూరు చేసినారు. కన్నాయిగూడం టూ చింతరేగుల పల్లి, తుస్టివారిగూడెం టు ఎ వి గూడెం రోడ్ బ్లాక్ పాయింట్స్ స్వయంగా చూసి అక్కడ పోలీస్ డిపార్ట్మెంట్ వారిని పెట్టించడం జరిగినది. చింతూరు మాట్లాడుతూ వరద కు సంబంధించిన సమాచారం ఈ సంవత్సరం నుండి మీడియా ఇతర వాట్సప్ గ్రూపులో అందించడం జరుగుతుందని చెప్పినారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు, రంపచోడవరం, బాల కృష్ణ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు, ఏటపక, మురళి, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్, చింతూరు, శ్రీనివాస్ తహశీల్దార్, కూనవరం, సరస్వతి , తహసిల్దార్, విఆర్ పురం, జగన్నాథం ఎంపీడీవో, కూనవరం, ఇమ్మాన్యూలు , ఎంపీడీవో, వి ఆర్ పురం సిబ్బంది పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై గిరిజనులకు అవగాహన కల్పించిన నీడ్ స్వచ్ఛంద సేవా సంస్థ

విశాలాంధ్ర-పాచిపెంట: మండలంలో గల నీలం వలస వనసలపాడు భీమన్న దొర వలస తదితర గిరిజన గ్రామాలలో సియోజనలో వచ్చే వ్యాధులపై నీడ్ స్వచ్ఛంద సేవాసంస్థ డైరెక్టర్ పి.వేణుగోపాలరావు ఆధ్వర్యంలో సేవా సంస్థ సభ్యులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వేణుగోపాలరావు గిరిజనులతో మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత తోనే వ్యాధులను దూరం చేయవచ్చునని కోరారు. సీజనల్ లో ముఖ్యంగా వచ్చే మలేరియా వ్యాధిపై గిరిజన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని వ్యాధులకు దూరంగా కావాలని అవగాహన కల్పించారు. వర్షాకాలంలో మలేరియా లో ఆడదోమైనా ఎనాఫిలిస్ వృద్ధి చెందే అవకాశం ఉన్నందున దోమల మందు పిచికారి చేయడం ద్వారా దోమలు ఉధృతి తగ్గుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు వర్షాకాలంలో అవగాహనతో పరిసరాలు పరిశుభ్రం తో పాటు వేడి పదార్థాలను భుజించడం ద్వారా వ్యాధులకు దూరంగా ఉండవచ్చునని కోరారు. ముఖ్యంగా పశువులు మేకలశాలలో ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకుని మరుగునీరు నిల్వ లేకుండా జాగ్రత్త పడాలని కోరారు. ముఖ్యంగా చిన్నపిల్లల విషయంలో మరింత జాగ్రత్త వహించాలని కోరారు. కార్యక్రమంలో హెల్త్ ఇన్స్పెక్టర్ శంకర్రావు తో పాటు నీడ్ సేవా సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

జనసేన నాయకులు పరామర్శ

విశాలాంధ్ర-పాలకొండ: పాలకొండ మండలం రాజుపేట గ్రామానికి చెందిన తమరావు శివతల్లి ఇటీవల స్వర్గస్తులైనారు విషయం తెలుసుకున్న జనసేన పార్టీ నాయకుడు ఏపీ తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గర్భాన సత్తిబాబు, డొంపాక సాయికుమార్ గజేంద్ర నాయుడు శనివారం పరామర్శ చేశారు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

ఓఎన్జీసీ సహకారంతో జిల్లా పరిషత్ హైస్కూల్లో ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు

విశాలాంధ్ర -రాజవొమ్మంగి: రాజవొమ్మంగి అల్లూరి సీతారామరాజు జిల్లా పరిషత్ హైస్కూల్లో ఓఎన్జీసీ వారు 10 లక్షల వ్యయంతో ఆర్ఓ ప్లాంట్ నిర్మించారు, శనివారం ఓఎన్జీసీ ఈడి శ్రీ సంతూన్ దాస్ చేతులు మీదుగా ఆర్ఓ ప్లాంట్ ను ప్రారంభించారు,ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని అన్నీ రంగాలలో మిందుండాలని,బాగా చదువుకొని ఉన్నత స్థానాలలో స్థిరపడితే మీరే పదిమందికి సహాయం చేయవచ్చని తెలిపారు, ఈ కార్యక్రమంలో సిజిఎం హెచ్ఆర్ ఆర్.ఎస్ రామారావు,జి ఎం కొమ్ము సత్యనారాయణ, జిఎం రూనా మజుందర్, సంజుక్త దాస్,సర్పంచ్ రమణి, ప్రధానోపాధ్యాయులు ఆరిమిల్లి ఆదిలక్ష్మి,ఏఎంసి కమిటీ చైర్మన్ మరిచర్ల శ్రీనివాస్, ఎంఇఓ2 టి సూరారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు టి బొజ్జయ్య శివకృష్ణ, ఎం కొండబాబు, ఉదయ్,పాల్ బాబు, గివింగ్ హేండ్స్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ బి కిరణ్ బాబు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమ మే కూటమి లక్ష్యం...

రాష్ట్ర విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి

విశాలాంధ్ర-కురుపాం: ఆంధ్ర ప్రదేశ్ నిరుపేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వం ఏకైక లక్ష్యం అని రాష్ట్ర విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. మండలంలోని పి.లేవిడి లో శనివారం సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగదీశ్వరి ఇంటింటికి తిరిగి సుపరిపాలన తొలిఅడుగు కరపత్రాలు పంచుతూ ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ వైసిపి ఐదేళ్ల పాలనలో జరగని అభివృద్ధి, సంక్షేమం కూటమి ఏడాది పాలనలోనే చేశామని, ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేస్తున్నాం. పింఛన్ రూ. 1000 పెంచడానికి జగన్మోహన్ రెడ్డికి ఐదేళ్లు పడితే చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే ఒక్క సంతకంతో పింఛను రూ.4000 వేలకు పెంచారని. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇచ్చాం, మహిళలకు ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించబోతున్నాం. ఈ నెలలోనే రైతులకు అన్నదాత సుఖీభవ అందజేస్తాం, మెగా డీఎస్సీతో 13 వేల టీచర్ ఉద్యోగాలు భర్తీ చేసాం. కానీ జగన్ మోహన్ రెడ్డి గత ఐదేళ్ల పాలనలో కనీసం ఒక్క టీచరు పోస్టు భర్తీ చేసిన పాపాన పోలేదు. చంద్రబాబు అన్న క్యాంటీన్ తో పేదల ఆకలి తీర్చితే జగన్మోహన్ రెడ్డి అన్న క్యాంటీన్ రద్దు చేసి పేదల కడుపు కొట్టారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే అన్న క్యాంటీన్లు ప్రారంభించి పేదల ఆకలి తీరుస్తున్నారన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ కలిసెట్టి కొండయ్య, ఏఎంసి చైర్ పర్సన్ కద్రక కళావతి, తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్, మండల మహిళ సమైక్య అధ్యక్షురాలు మండంగి సుబ్బలక్ష్మి, శాంతి, లక్ష్మణరావు, చిన్నారావు, రమేష్ కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

రాజుపేట కాలనీ నుండి రేఖపల్లి వరకు రోడ్డు నిర్మాణం

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష దేవి భాస్కర్ గారి సొంత డబ్బులతో రాజుపేట కాలనీ గ్రామ ప్రజలకు శబరి గోదావరి నదుల వరదల సమయంలో సురక్షిత ప్రాంతానికి చేరుకోవటానికి గ్రావెల్ రోడ్డు నిర్మాణం చేయటం జరిగింది ఈ రోడ్డు ద్వారా సుమారు 500 నుంచి 600 కుటుంబాలకు వరదల సమయంలో వారి వారి సామాన్లను తీసుకుని ఎత్తైన ప్రదేశం అయినా రేఖ పల్లి గ్రామానికి చేరుకోవడానికి ఈ రహదారి సౌకర్యం కల్పించినట్లు అయినది ప్రజలకు ఇది చాలా ఉపయోగకరమైన రహదారి ఇటువంటి కార్యక్రమాన్ని వరదలకు ముందుచూపుతో వ్యవహరించిన తీరు ప్రజలు హర్షిస్తున్నారు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

ఘనంగా 44 వ నాబార్డ్ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-సీతంపేట: మండలంలో 44వ నాబార్డ్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్న పొల్ల గ్రామంలో ఆర్ట్స్ డైరెక్టర్ నూక.సన్యాసిరావుమాట్లాడుతూ నాబార్డ్ ద్వార గ్రామీణ ప్రాంతాల్లో వివిధ అభివృద్ధి కార్యకలాపాలను ప్రోత్సహించడానికి పెట్టుబడి మరియు ఉత్పత్తి క్రెడిట్‌ను అందించే సంస్థలకు అత్యున్నత ఆర్థిక సంస్థగా పనిచేయడం జరుగుతుందిఅని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కుటీర, చిన్న పరిశ్రమల స్థాపనకు సహాయం అందిస్తుంది. నాబార్డ్ సహకారంతో ఆర్ట్స్ వారు 1998 నుండి వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. జీవా ప్రోగ్రామ్ ద్వారా మంచి సహజ వనరులు పుష్కలంగా ఉన్నాయి మరియు జిల్లాలో ప్రభుత్వంతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలు రోడ్లు భవనాలు నిర్మాణానికి ఆర్థిక సహాయం చేస్తుంది. ఈ కార్యక్రమంలో మాతోట వన సహజ ఎఫ్పీసీ సీఈఓ ఎం. రవి ఆర్ట్స్ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

హైడ్రోపవర్ ప్లాంట్లు అనుమతులు రద్దు చేయకుంటే తరిమికొడతాం!

విశాలాంధ్ర-అనంతగిరి/అరకులోయ: పెదకోట ఏరియా (రేగులపాలెం) చింతలపూడి ఎరియాలో హైడ్రో పవర్ ప్లాంట్లుకు అనుమతులు వెంటనే రద్దు చేయకుంటే తరిమికొడతామని గిరిజనులు స్పష్టం చేసారు, రేగులపాలెం వద్ద గత నాలుగు రోజులు నుండి అదాని హైడ్రోపవర్ ప్లాంట్లుకు వ్యతిరేకంగా గిరిజనులు వంట వార్పు కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది శనివారం అదాని చిత్రపటాలను దగ్ధం చేసి గిరిజనులు సాంప్రదాయం విల్లుంభులతో పెద్ద ఎత్తున ఆందోళన చేసారు,విరికి మద్దతుగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి వెంకన్న పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో న్యూ అండ్ రెన్యూ వబుల్ ఎనర్జీ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ (ఎన్.ఆర్.ఇ.డి.సి.ఎ.పి) ద్వారా పెదకోట ఎరియాలో 800 మేగవాట్లు ఉన్న దాన్ని 1800 మేగవాట్లుకు, పెంచడంపై అగ్రహారం వ్యక్తం చేశారు. పెదకోట ఎరియా, రేగులపాలెం,ప్రాంతంలోని రైవాడ చింతలపూడి మారిక మధ్య లో 900 సామర్థ్యంతో లిఫ్టడ్ పంప్ట్ డ్ స్టోరేజి పవర్ ప్రాజెక్టులకు 2019 నుండి 2025 మధ్య రాష్ట్ర ప్రభుత్వాలు అనుమతులు మంజూరుచేసాయని తెలిపారు. ఏజెన్సీ, ప్రాంతాలలో-రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ ప్రాంతాల్లోని ఆదివాసీలను, ఇతర పేదలను వారి ఆవాసాల నుంచి వెళ్ల గొట్టేందుకు తీవ్ర మైన ప్రయత్నం చేయడం చట్ట వ్యతి రేఖమన్నారు,హైడ్రోపవర్ ప్లాంట్ నిర్మాణం వలన పేదకోట ఎరియాలో అత్యదిక గ్రామాలను ఖాళీ చేయించే పని అదాని మనుషులు పూనుకున్నారని తెలిపారు. దీన్ని గిరిజనులు ప్రతిఘటి స్తున్నారని తెలిపారు, గిరిజనులు పోరాటా లను వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం జివో నెంబరు 51 ను విడుదల చేయడం వుండు మీద కారం చల్లినట్టుగా ఉందన్నారు పెదకోట ఎరియాలో 1800 మేగవాట్లుకు సామర్థ్యంతో అనుమతులు ఇవ్వడాన్ని తప్పుపట్టారు,ఈ ప్రాంతం లోని అదాని మనుషులకు గిరిజనులకు ఘర్షణ జరిగే ప్రమాదం ఉందని దీనికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించ వలసి ఉంటుందని హెచ్చరించారు, విజయనగరం జిల్లా వేపాడ మండలం మారిక దేవరాపల్లి మండలం చింతలపూడి పంచాయతీల మధ్యలో శారదా నదిపైన 900 మేగవాట్లు ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వడం ఈరెండు జీవనదులం రైవాడ ఆయకట్టుకు కెచ్ మెంట్ ఎరియా ఉన్నాయని తెలిపారు. అటువంటిప్పుడు ఈప్రాంతం అనుమతులు ఎలా ఇస్తారని ప్రశ్నించారు దీని వలన రైవాడ ఆయకట్టు రైతులకు విశాఖ ప్రజల త్రాగు నీటి అవసారాలుకు తీవ్రమైన విఘాతం కలిగిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేసారు, మరోవైపు షేడ్యూల్డ్ ఎరియాలో గ్రామసభ 1/70 చట్టం, పిషాచట్టం అటవీ హక్కులు చట్టాన్ని, ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో వర్తించే వివిధ రాజ్యాంగ నిబంధనలను బహిరంగంగా ధిక్కరిస్తూ ఈ ప్రాజెక్టులకు అనుమతించిన తీరు తీవ్ర ఆందోళనకు గురి చేస్తోందని తెలిపారు-ా. ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ వల్ల కలిగే భారీ స్థాన భ్రమనం గురించి, ఆదివాసీ తెగ వర్గాల జీవనోపాధిని కోల్పోయే అవకాశం ఉందన్నారు భూసేకరణ సమస్యకు మించి,స్థానిక నీటి వనరులపై ప్రాజెక్టులు ఆధార పడటం వలన నీటి భద్రత గురించి, ఈ వనరులపై ఆధారపడిన ఆదివాసీ తెగలు, దిగువ రైవాడ లాంటి బారి ప్రాజెక్టు క్రిందన ఉన్న వేలాది ఎకారాలు ఆయకట్టు రైతులపై దాని సామాజిక ప్రభావం గురించి తీవ్రమైన ఆందోళనలు తలెత్తుతాయని.విటిని నిలుపుదల చేయకపోతే బావితరాలకు తీవ్రమైన ప్రమాదం ఎర్పడుతుందని తెలిపారు,వెంటనే ప్రభుత్వ ఇచ్చిన జీవో నెంబరు 51 పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేసారు ఈకార్యక్రమంలో జె ఈశ్వరావు అరుణ్ దేముడు గోవిందు ఆర్ కె.డి ఈశ్వరావు చిన ఎర్రయ్య సప్పి దేముడు అదిక సంఖ్యలో మహిళలు గిరిజనులు పల్గోన్నారు.

ఏపీ ఎన్జీఓ అసోసియేషన్ బలోపేతానికి కృషి చేయాలి

ఎన్జీఓ అసోసియేషన్ రాష్ట్ర నూతన అధ్యక్షులు విద్యాసాగర్ పిలుపు

విశాలాంధ్ర-బెలగాం: ఎపి ఎన్జీఓ అసోసియేషన్ విజయనగరం జిల్లా సహాధ్య క్షులు, పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు జివిఆర్ఎస్ కిశోర్ అధ్యక్షతన స్థానిక ఎన్జీఓ హెూంలో శుక్రవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎపి ఎన్జీఓ రాష్ట్ర అసోసియేషన్ నూతన అధ్యక్షులు, జెఎసి చైర్మన్ ఎ. విద్యాసాగర్, నూతన రాష్ట్ర కార్యదర్శి, జెఎసి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ డి.వి రమణ పాల్గొన్నారు. ఈసందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ ఏపీ ఎన్జీఓ అసోసియేషన్ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అసోసియేషన్లో 205 ఎన్జీవో హెూంలు ఉన్నాయని తెలిపారు. మనం వేసే అడుగులు, నాయకత్వం, నడవడికే సంఘం బలోపేతం అవుతుందన్నారు. 26 జిల్లాలు అవ్వాలని తీర్మానం చేసింది కూడా అసోసియేషనే అని తెలిపారు. ఏపీ ఎన్జీవో అసోసియేషన్ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సీనియర్లు మరో ఐదు సంవత్సరాలలో రిటైర్ అయ్యాక సరియైన నాయకులు వుండరు కావున యువ నాయకత్వం ముందుకు రావాలని అది పార్వతీపురం నుండే మొదలు కావాలన్నారు. ఇదివరకు నేను వయసులో ఉన్నప్పుడు కిషోర్ వలే పనిచేశానని ఇప్పుడు కిశోర్ లో నన్ను నేను చూసుకుంటున్నానని అన్నారు. కొత్త జిల్లాల ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరుపుకోవాలని పార్వతీపురం జిల్లా ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొంటానని తెలిపారు. ఉద్యోగుల వినతులను కోరికలను పరిష్కరించడానికి కృషి చేస్తానని గత 35 సంవత్సరాలుగా అసోసియేషన్లో ఉన్నానని తెలిపారు. ఓల్డ్ పిఆర్సి ఇవ్వాలనే డిమాండ్ ఒక్క ఆంధ్ర రాష్ట్రంలోనే ఉందని 7800 కోట్లు బకాయి ఉందని తెలిపారు. డిఆర్ లు రావాలని హెల్త్ కార్డులు పనిచేయని పరిస్థితి ఉందని అలాగే పెన్షన్ దారులుకు రావలసిన డబ్బులు రావడానికి కృషి చేస్తామని ముఖ్యమంత్రితో చర్చలు జరిపి త్వరలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అందుకు తగ్గ వాయిస్ మేము ఇస్తామని నోయిస్ మీరు ఇవ్వాలని ఉద్యోగులను కోరారు. మెడికల్ ఉద్యోగులకు 230 ఆప్షన్స్ డిస్నే చేయాలని కోరడం జరిగిందని అమలయ్యిందని తెలిపారు. ఉద్యోగుల కామన్ డిమాండ్లపై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని, సమస్యలు పరిష్కరించడానికి మా నాయకత్వంపై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కృషి చేస్తామని అందుకు మీ అందరి ఆశీస్సులు సహాయ సహకారాలు అందించాలని కోరారు. నూతన రాష్ట్ర కార్యదర్శి డి.వి రమణ మాట్లాడుతూ పార్వతీపురం ఉద్యమాలకు నాంది పలికిందని అన్నారు. సోదర గుర్తింపు సంఘాలు అన్ని కూడా ఏపీ ఎన్జీవో అసోసియేషన్ లోనే ఉన్నాయని అన్నారు. ఉద్యోగుల హక్కులు హెచ్ఆర్ఏ ఐఆర్ పిఆర్సి ఇంక్రిమెంట్ ఫిట్మెంట్ సరెండర్ లీవ్స్ వంటివి సాధించడానికి అసోసియేషన్ కృషి చేస్తుందని తెలిపారు. అవుట్సోర్సింగ్ సచివాల సిబ్బంది యొక్క రాయితీలు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని సంఘం బలోపేతానికి కృషి చేయాలన్నారు. కొత్త విధానంకి నాంది పలకడానికి పార్వతీపురం కావాలని తాలూకాస్థాయిలో 150 ఎన్జీవో భవనాలు ఉన్నాయని ప్రతి తాలూకా యూ నిట్లో మా నాయకత్వంలో ఎన్జీవో హెూం ఉండాలని తెలిపారు. సమావేశంలో ఎపి ఎన్జీఓ మాజీ జనరల్ సెక్రెటరీ సిహెచ్. పురుషోత్తమ్ నాయుడు, శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు సాయిరాం, విజయనగరం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీధర్, సురేష్, విశాఖపట్నం జిల్లా జనరల్ సెక్రెటరీ రవిశంకర్, జి.ఎస్.డబ్ల్యూ.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు జానీ భాషా, ట్రాన్స్ పోర్టు డిపార్ట్మెంట్ రాష్ట్ర అధ్యక్షులు రాజాబాబు, పార్వతీపురం మన్యం జిల్లా మెడికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ, జిల్లా అడిషనల్ డిఎం&హెచ్ఓ, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డా. ఎం. వినోద్ కుమార్, సాలూరు తాలూకా మాజీ అధ్యక్షులు సంగమేశ్వరరావు, కురుపాం తాలూకా, సాలూరు, పాలకొండ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్. ప్రకాష్, సీనియర్ ఎన్జీఓ నాయకులు కామ్రేడ్ జి. సత్యనారాయణ, పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షులు గంట జగన్నాథం, యుటిఎఫ్ అధ్యక్షులు ఎస్. మురళీమోహన్, స్టాఫ్ నర్సు అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వి.సిహెచ్ చంద్రసాయి, ఎపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి నల్ల బాలక్రిష్ణ అధిక సంఖ్యలో అన్ని శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యం, భద్రత పట్ల రాజీపడవద్దు

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి
డా. డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి

విద్యార్థులకు ముప్పువాటిల్లితే వార్డెన్ లదే భాధ్యత

త్వరలో ప్రతీ హాస్టల్ కు సీసీ కెమెరాలు

విశాలాంధ్ర-పార్వతీపురం: జిల్లాలోని గురుకులాలు, వసతి గృహ విద్యార్థుల ఆరోగ్యం, భద్రత పట్ల రాజీపడవద్దని సాంఘిక సంక్షేమం, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమం. గ్రామ, వార్డు సచివాలయాల శాఖ మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి వసతి గృహ వార్డెన్లను ఆదేశించారు. గురుకులాలు, వసతి గృహాల్లోని ప్రవేశ ఖాళీలన్నీ భర్తీ కావాలని, గ్రామాల్లో తిరిగి విద్యార్థుల ప్రవేశాలు చేయించాలని అన్నారు. తల్లితండ్రులు లేనివారు, తల్లి లేని, తండ్రి లేని వారికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. శనివారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పార్వతీపురం, విజయనగరం జిల్లాలకు చెందిన అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చిందని అన్నారు. అందులో భాగంగా రాష్ట్రంలోని ఎస్సీ వసతి గృహాల మరమ్మతులకు రూ.143 కోట్లు నిధులు ఇచ్చామని, జిల్లాకు రూ. 3 కోట్లు మంజూరుచేసినట్లు చెప్పారు. ఆ నిధులతో స్వంత ఇంటికి తీసుకునే శ్రద్ధను కనబరచి వసతి గృహ మరమ్మతులు చేపట్టాలని వార్డెన్లను ఆదేశించారు. బాలికల వసతి గృహాల్లో లోపల మరుగుదొడ్లను ఏర్పాటు చేసుకోవాలని, టాయిలెట్స్ లోపల లైట్లు ఉండాలని, అలాగే రక్షణ చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రాంగణంలో ఉండే పొదలను పంచాయతీ సిబ్బంది ద్వారా తొలగించాలని తెలిపారు. తద్వారా విషసర్పాలు, కీటకాల ముప్పు ఉండదని, అయినప్పటికీ విద్యార్థులకు ముప్పు వాటిల్లితే వార్డెన్లు బాధ్యత వహించాల్సి ఉంటుందని మంత్రి తేల్చిచెప్పారు.వసతి గృహాలను ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచాలని, అందుకు అవసరమైన సామాగ్రిని ఉంచుకోవాలన్నారు. విద్యార్థుల వద్ద సెల్ ఫోన్ లేకుండా చూడాలని స్పష్టం చేశారు. అవసరమైన మేరకు మాత్రమే మందులు ఇవ్వాలని, అనారోగ్యంతో ఉండే పిల్లలను పీహెచ్సీ లేదా ఏరియా ఆసుపత్రికి తీసుకు వెళ్లాలని, అత్యవసరమైతే కార్పొరేట్ ఆసుపత్రిలో ఉచితంగా వైద్యం అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. వసతి గృహాలపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారని, త్వరలో సీసీ కెమెరాలను ప్రతీ హాస్టల్ కు ఏర్పాటు చేయబోతున్నట్లు చెప్పారు.రాష్ట్ర విద్యా శాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రుల సహకారంతో ఫోర్టిఫైడ్ నాణ్యమైన బియ్యాన్ని వసతి గృహ విద్యార్థులకు అందిస్తున్నామని అన్నారు. ఇప్పటివరకు స్టాకులో ఉండే పాత బియ్యాన్ని వెనక్కితెప్పించి,

నాణ్యమైన బియ్యాన్ని పంపిణీ చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. దుప్పట్లు, కంచాలు, గ్లాసులు, పాఠ్య పుస్తకాలు అందిస్తున్నామని, సీఎస్ఆర్ కింద మంచాలు, బెడ్స్ పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు.విద్యార్థుల ఆరోగ్యం కొరకు జిల్లా సంక్షేమ ఆరోగ్యాధికారిని నియమించామని తెలిపారు. ఈ ప్రాంతంలో మలేరియా, అనీమియా, న్యూట్రిషన్ సమస్యలు ఉన్నాయని, కావున దానిపై దృష్టి సారించి మంచి వైద్యం, పోషకాహారం అందించాలని ఆదేశించారు. జిల్లాలో ఉత్తీర్ణత 99 శాతం ఉందని, శత శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. చదువులో వెనకబడిన విద్యార్థులు కూడా ఉత్తీర్ణత సాధించాలని, ప్రతిభ కలిగిన విద్యార్థులను కార్పొరేటు విద్యాసంస్థలకు ధీటుగా ఉన్నతంగా తీర్చిదిద్దాలని సూచించారు. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన పిదప ఇంటర్ లో విద్యార్థులు చేరేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే వారిని వసతి గృహాల్లోనే ఉంచి అవసరమైన సదుపాయాలు కల్పించాలని సూచించారు. వార్డెన్లు ప్రతీ రోజు పర్యవేక్షిస్తూ ఉండాలని, గ్రామాల్లోని ఆదర్శ గ్రామ యోజన కార్యక్రమం కింద చేపడుతున్న పనులను పర్యవేక్షించాలని ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది మరియు గ్రామీణ నీటి సరఫరా విభాగం సిబ్బందితో ఎప్పటికపుడు నీటి పరీక్షలు నిర్వహించాలని చెప్పారు. సంక్షేమంలో సమస్యలు ఉంటే సచివాలయ సంక్షేమ సహాయకులకు తెలియజేయాలని, గతేడాదిలో అతిసారా, జ్వరాలు వచ్చే ప్రాంతాలను దృష్టిలో ఉంచుకొని ఈ ఏడాది ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. నర్సింగ్ చదువుకునే విద్యార్థులకు జర్మన్ భాషను నేర్పించి, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని అన్నారు. అనంతరం ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులను మంత్రి అభినందిస్తూ, వసతి గృహ విద్యార్థులకు బెడ్స్ ను ఎమ్మెల్యే, జేసీ, పీఓతో కలిసి పంపిణీ చేశారు. ఈ సమావేశంలో స్థానిక శాసనసభ్యులు బోనెల విజయచంద్ర, సంయుక్త కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక,ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి కె. హేమలత, పార్వతీపురం, విజయనగరం జిల్లా సాంఘిక సంక్షేమ, సాధికారత అధికారులు ఇ.అప్పన్న, ఎం.అన్నపూర్ణ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఎం.వెంకటేశ్వర రావు, డ్వామా పీడీ కె.రామచంద్రరావు, వసతి గృహ సంక్షేమ అధికారులు, తహశీల్దార్ సురేష్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాజకియాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు : మంత్రి సంధ్యారాణి

విశాలాంధ్ర-సాలూరు: కూటమి ప్రభుత్వం సంక్షేమ పాలన అందిస్తుందని రాజకీయాలకు అతీతంగా అర్హులైనవారందరికీ సంక్షేమ ఫలాలను అందిస్తుందని మంత్రి సంధ్యారాణి అన్నారు.శనివారం పెదవదం పంచాయతీ బాగువలస గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆముదాల పరమేష్ ఆధ్వర్యంలో జరిగిన సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మంత్రి సంధ్యారాణి హాజరయ్యారు.ప్రతీ గడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.గతప్రభుత్వం హయాం లో రాష్ట్రంలో పాలన పడకేసిందని నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషితో రాష్ట్రం అభివృద్ధి వైపు పయనిస్తుందన్నారు.సూపర్ సిక్స్ హామీలను

ఒకొక్కటిగా అమలుచేస్తున్నా మన్నారు. మహిళా శాసనసభ్యు రాలిపై అనుచిత వాఖ్యలుచేసిన ప్రసన్నకుమార్ రెడ్డికి ప్రజాక్షేత్రం లో ప్రజలే తగినబుద్ధి చెబుతార న్నారు.మహిళలను కించపరచటం వైసీపీ నాయకులకు అలవాటు గా మారిందన్నారు. నిండు సభలో నాడు భువనేశ్వరి ని అవమానించారని దాని ఫలితమే 151 శాసన సభ స్థానాలు గెలుపొందిన వైకాపా తరువాత ఎన్నికల్లో 11 స్థానాలకు పరిమితం అయిందన్నారు. అయినప్పటికీ వారికి బుద్ధి రాలేదన్నారు.ఈ కార్యక్రమం లో ఆమె తో పాటు సీనియర్ నాయకులు మత్స శ్యాం సుందర్, కరిబుగత భాస్కరరావు, ఆముజూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ..

వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను కొనసాగించాలి

కోరుతున్న పాలిటెక్నిక్ విద్యార్థులు

విశాలాంధ్ర-చింతపల్లి: సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నిక్ పరిశోధన జ్ఞానం ఉన్నత విద్యకు బాటలు వేసిందని సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థి స్టీఫెన్ రాజ్ అన్నారు. శనివారం ఆ విద్యార్థి మాట్లాడుతూ అల్లూరి జిల్లా చింతపల్లి మండలంలో 2011లో స్థాపించబడిన సేంద్రియ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల, గత 14 ఏళ్లుగా అనేక మంది విద్యార్థులకు వ్యవసాయ విద్యలో మార్గదర్శనం కలిగించిందన్నారు. ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలను సాధించడంలో కీలక పాత్ర పోషించిందన్నారు. ఈ కళాశాల గిరిజన ప్రాంతంలో సేంద్రియ వ్యవసాయంపై పరిశోధనలు మరియు విద్యను ప్రోత్సహించడంలో ఒక ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందన్నారు. ఈ కళాశాలను మూసివేయాలన్న నిర్ణయం ప్రస్తుత విద్యార్థులతో పాటు, పూర్వ విద్యార్థిగా తనను తీవ్ర ఆవేదనకు గురి చేసిందన్నారు. 2022-24 విద్యా సంవత్సరంలో ఈ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యనభ్యసించి ప్రస్తుతం నెల్లూరు జిల్లా ఉదయగిరిలోని మేకపాటి రామ్మోహన్ రెడ్డి కళాశాలలో బీఎస్సీ (అగ్రికల్చర్) చదువుతున్న తనకు కళాశాల మూసివేస్తున్నారన్న విషయం తెలిసి కలత చెందానన్నారు.. ఈ కళాశాల తన విద్యా జీవితంలో ఎంతో కీలకమైనదని, ఇక్కడ లభించిన వ్యవసాయ పరిశోధనా జ్ఞానం తన ఉన్నత విద్యకు బాటలు వేసిందన్నారు. ఈ కళాశాల గిరిజన విద్యార్థులకు వ్యవసాయ విద్య మరియు ఉపాధి అవకాశాలను అందించడంలో ఎంతో అనుకూలంగా ఉందని. దీన్ని మూసి వేస్తున్నట్లు ఉత్తర్వులు వెలువడడం బాధాకరమని స్టీవెన్‌రాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కళాశాలను కొనసాగించాలని కోరారు. విద్యార్థుల చేరికలు తక్కువగా ఉన్నాయనే కారణంతో కళాశాలను మూసివేయడం సరైన నిర్ణయం కాదని, స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ కళాశాల గిరిజన ప్రాంతంలోని విద్యార్థులకు సేంద్రియ వ్యవసాయం గురించి అవగాహన కల్పించడంతో పాటు, వారికి ఉపాధి అవకాశాలను అందించే కీలక వేదికగా ఉందన్నారు. ఈ కళాశాల ద్వారా చదువుకున్న విద్యార్థులు వ్యవసాయ రంగంలో ఉద్యోగాలు సాధించడమే కాకుండా, ఉన్నత విద్యలో కూడా రాణిస్తున్నారని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కళాశాల గిరిజన ప్రాంతంలో విద్యా అవకాశాలను మెరుగు పరచడంతో పాటు, సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని, ప్రభుత్వం ఈ విషయంపై సానుకూలంగా స్పందించి, కళాశాలను పునరుద్ధరించాలని, గిరిజన విద్యార్థులకు విద్య మరియు ఉపాధి అవకాశాలను కల్పించే ఈ సంస్థను కాపాడాలని కోరారు. .ప్రభుత్వం ఈ అంశంపై త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకుంటుందని, సేంద్రియ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల మళ్లీ తన పూర్వ వైభవంతో విద్యార్థులకు సేవలందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నానన్నారు.

ఆటో ట్రాలీ ఢీ ముగ్గురికీ గాయాలు

విశాలాంధ్ర -జి.మాడుగుల: మండలంలో శనివారం ఆటో, ట్రాలీ వాహనాలు ఢీకొన్న సంఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురికీ గాయాలైంది. ఇందుకు సంబంధించి

స్థానికులు పోలీసులు తెలిపిన వివరాలు ఇ విధంగా ఉన్నాయి. సుర్మతి పంచాయతీ మద్దివీధి గ్రామానికి చెందిన గొల్లోరి క్రిష్ణ కుటుంబ సభ్యులు చింతపల్లి మండలంలో ఆటో వాహనంతో ఓ దేవాలాయాని వెళ్లి తిరిగి వస్తుండగా సింగర్బ పంచాయతీ రచ్చపల్లి మలుపు వద్ద ఎదురుగా వస్తున్న ట్రాలీ వాహనాన్ని ఢికొన్నాయి. ఈ ప్రమాదంలో క్రిష్ణ భార్య భానుమతి కుమారుడు వినయ్‌కుమార్ (16)లు ముగ్గురికీ గాయాలైంది. వీరిని 108 వాహనంతో పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. భానుమతికి తీవ్ర గాయాలు కావడంతో అక్కడి నుంచి విశాఖ కేజీహెచ్‌కు తరలించారు.

గురుకుల కళాశాలలో ఎంఈసి గ్రూప్ పునః ప్రారంభం

విశాలాంధ్ర-కొయ్యూరు: కాకరపాడు గిరిజన సంక్షేమ గురుకుల బాలుర కళాశాలలో ఈ విద్యా సంవత్సరం నుండి ఎంఈసి గ్రూప్ పునః ప్రారంభిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మణ్ తెలిపారు. గతంలో

కళాశాలలో ఎం ఇ సి గ్రూపు అందుబాటులో ఉన్నప్పటికీ గత మూడేళ్లుగా ఆ గ్రూపును నిలిపివేయడం జరిగింది. తిరిగి 2025- 26 విద్యా సంవత్సరం నుండి ఎం ఇ సి గ్రూప్ పునః ప్రారంభిస్తూ అధికారులు చర్యలు చేపట్టడంతో ఈ విద్యా సంవత్సరం నుంచి గ్రూప్ అందుబాటులోకి వచ్చింది. ఈ గ్రూపులో ఒక సీటు ఎస్సీ ఒక సీటు బీసీ ఒక సీటు ఓసి స్పోర్ట్స్ కోటాలో ఒక సీటుతోపాటు ఏఇక్యు ఒక సీటు కేటాయించగా 35 సీట్లు ఎస్టీ విద్యార్థులకు కేటాయించడం జరిగిందన్నారు. 10వ తరగతి పాసైన ఈ గ్రూపులో చేరేందుకు ఆసక్తిగల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నేరుగా కళాశాలలో సంప్రదించాలని ప్రిన్సిపల్ లక్ష్మణ్ కోరారు.

ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయీస్ ఫెడరేషన్ - ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విస్తృత సమావేశం

ఏఎస్ఆర్ జిల్లా కమిటీ ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-దేవీపట్నం: అల్లూరి కమిటీ ఎన్నిక అనంతరం రంపచోడవరం లో మొదటిసారి ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయీస్ ఫెడరేషన్ - ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విస్తృత సమావేశం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్టాపులి శ్రీనివాస్ పడాల్ నేతృత్వంలో, జిల్లా ప్రధాన కార్యదర్శి కంగాల శ్రీనివాస్ అధ్యక్షతన రంపచోడవరం, యు టి ఎఫ్ హౌస్ లో జరిగింది. ఈ సందర్భంగా జిల్లాకమిటీలో ఎన్నికైన అధ్యక్షులు జి. సోంబాబు, అస్సోసియేట్ ప్రెసిడెంట్, కె. మల్లేశ్వరావు, జనరల్ సెక్రెటరీ కంగాల శ్రీను, మహిళా ప్రెసిడెంట్ కనకదుర్గ, వైస్ ప్రెసిడెంట్ కె. లక్ష్మీ వరప్రసాద్, ఆర్గనైజర్లు కుంజాం బాపిరాజు దొర, చిచ్చడి శేషారావ్, సెక్రెటరీ పి. సురేష్ కుమార్, సహాయ కోశాధికారులు పొడియం పండుదొర, జాయింట్ సెక్రెటరీ కారం వెంకటరమణ, ఈగ్జిక్యుటివ్ మెంబెర్ సి. హెచ్ శివకుమార్ మొదలగు బాద్యులకు రాష్ట్ర కమిటీ జనరల్ సెక్రెటరీ కారం దారయ్య, ఆర్గనైజర్ సోమిలి సింహాచలం ఒప్పాయింట్మెంట్ ఆర్డర్లు అందజేశారు. అనంతరం బాద్యులతో ప్రమాణ స్వీకార చేయించారు. ఈ సందర్భంగా సెంట్రల్ ఆర్గనైజర్ మడివి నెహ్రూ మాట్లాడుతూ ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయీస్ ఫెడరేషన్ జాతీయస్థాయిలో ఆదివాసి ఐక్యతకు, ఐక్య

ఉద్యమాలకు గొప్ప వేదికగా జాతీయస్థాయిలో నిర్మాణమై మన ముందు కొచ్చింది. అందరం ప్రాంతాలకి, సంఘాలకి, శాఖలకి అతీతంగా ఉమ్మడిగా నిర్మించు కుంటున్న సంఘం. అన్ని శాఖల ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, కర్శకులు అందరూ ఈ సంఘంలో సభ్యులుగా, ప్రతినిధులుగా జాయిన్ అయ్యి బలోపేతం చేసి, హక్కుల సాధనకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. అలానే ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జె ఏ సి ఎ ఎస్ ఆర్ జిల్లా ఛైర్మెన్ రామారావు దొర మాట్లాడుతూ ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలు ఐక్యమౌతు జాతిని ఏకం చేయడం, ఐక్య ఉద్యమాలకు అండగా నిలబడడం మొదటి తరం విద్యావంతులుగా, ఉద్యోగులుగా మన భాద్యత. దానికి అనుగుణంగా ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయీస్ ఫెడరేషన్ అడుగులు వేయడం బాద్యులు ముందుకు వెళ్లడం మంచిపరిణామం. హక్కుల సాధనలో ఉద్యోగులు నైతికంగా ఆర్థికంగా హక్కుల ఉద్యమాలకు పూర్తి స్థాయిలో శాశ్వతంగా అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. అనంతరం భవిష్యత్ కార్యాచరణ తీర్మానలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ టీచర్స్ యూనియన్ స్టేట్ ఛైర్మెన్ కారం రంగారావు, ఎఐఎఇ ఎఫ్ స్టేట్ ఆర్గనైజర్ తుష్టి జోగారావ్, ఏపీఏజెఏసీ వైస్ ప్రెసిడెంట్ తెల్లం శేఖర్ దొర, జోడి నాగేశ్వరావు, మొట్ల కృష్ణారెడ్డి, బి. మంగాయమ్మ, సారపు నాగేశ్వరావు పాల్గొన్నారు.

సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను ఎత్తేస్తున్నట్లు ఉత్తర్వులు వెలువడటం దురదృష్ట కరం

ఎంపీపీ అనూష దేవి, జెడ్పీటీసీ బాలయ్య, సర్పంచ్ పుష్పలత, వైకాపా మండల అధ్యక్షుడు గణబాబు

విశాలాంధ్ర-చింతపల్లి : స్థానిక సేంద్రియ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ఈ ఏడాది విద్యా సంవత్సరం నుండి ఎత్తేస్తున్నట్లు ప్రభుత్వం, ఆ శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేయడం దురదృష్టకరమని ఎంపీపీ కోరాబు అనూష దేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, సర్పంచ్ దురియా పుష్పలత, వైకాపా మండల అధ్యక్షుడు పాంగి గణబాబు లు అన్నారు. చింతపల్లిలో 2011లో ఏర్పాటు చేసిన సేంద్రియ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను విద్యార్థులు చేరడం లేదనే సాకుతో మూసివేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు (ఉత్తర్వులు జారీ చేసినట్లు) వివిధ దినపత్రికలలో వచ్చిన కథనాలకు స్పందించిన వారు శనివారం మాట్లాడుతూ 2011 లో ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ పరిశోధనా స్థానం ఆధ్వర్యంలో చింతపల్లి ప్రాంత ప్రజల సౌకర్యార్థం సేంద్రియ వ్యవసాయ పాలిటెక్నిక్ ప్రారంభించ బడడం సంతోషకరం అయినప్పటికీ 14 ఏళ్లు నిరాటంకంగా కొనసాగిన కళాశాలను మూసి వేసేందుకు నిర్ణయం తీసుకోవడం బాధాకరమన్నారు. నాటి నుంచి కడప, తిరుపతి, ఖమ్మం వంటి సుదూర ప్రాంతాల నుంచి అనేక మంది పేద విద్యార్థులు ఈ పాలిటెక్నిక్ కళాశాల లో జాయిన్ అయి విద్యను అభ్యసించి నేడు ఉన్నత స్థానాలలో ఉన్నారన్నారు, చదువు లికొంటున్నలి ఈ రోజులలో పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందని ద్రాక్ష అయిందన్నారు. ఈ రంగం వైపు వెళ్తే ఉచితంగా విద్య, అదేవిధంగా ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటా

యని ఇక్కడ సేంద్రియ వ్యవసాయ పాలిటెక్నిక్ లో జాయిన్ అయ్యి విద్యను పూర్తి చేసుకుంటున్న ప్రస్తుత తరుణంలో నిరుపేదలకు ఇటువంటి సేంద్రియ వ్యవసాయ పాలిటెక్నిక్ చదువులకు ఎంతో సహాయపడుతున్న ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న ఈ పాలిటెక్నిక్ ను ఎత్తివేస్తే నిరుపేద విద్యార్థులు ఎలా చదువుకోగలరని, వారు ఆర్థికంగా ఎలా స్థిరపడగలరని వారు ప్రశ్నించారు. కావున మా గిరిజన పేద విద్యార్థులకు వరంగా ఉన్న సేంద్రియ వ్యవసాయ విద్య అందుబాటులో ఉండే విధంగా యధావిధిగా పాలిటెక్నిక్ కళాశాలను కొనసాగించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ విషయం తమ దృష్టికి తీసుకురాగా అరకు, పాడేరు శాసనసభ్యులు, మాజీ శాసనసభ్యులు, మాజీ ఎంపీ, ఎమ్మెల్సీ రవిబాబు ఎల్ఎ దృష్టిలో పెట్టడం జరిగిందన్నారు. అదే క్రమంలో శాసనమండలి ప్రతిపక్ష నాయకులు బొత్సా సత్యనారాయణ దృష్టికి ఈ విషయాన్ని తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. స్పందించిన ఆయన వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తోను విసి తో, రిజిస్ట్రార్ తో చరవాణి లో మాట్లాడం జరిగిందన్నారు. ఈ సమస్య పై మంత్రి సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు. ఈ ప్రాంతానికి అతి ముఖ్యమైన కళాశాలను అర్థాంతరంగా మూసివేయడం చాలా బాధాకరమని, .చరిత్రలోనే చింతపల్లి కీ మంచి పేరు ప్రతిష్టలు ఉన్నాయనీ, అలాంటి చింతపల్లి కి కొత్తవి ఇవ్వకపోయినా పర్వాలేదని, ఉన్నవి తరలించడం, మూసి వేయడం మంచిది కాదన్నారు. ఈ సమస్య పరిష్కారానికి రాజకీయాలకు అతీతంగా అన్నీ పార్టీలు, అన్నీ ప్రజాసంఘాలు ఒక తాటీమీదికి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని. మేధావులు నాయకులు మంచి ఆలోచన చేయాలని దీనికి ఒక వేదిక ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.

రాష్ట్ర అభివృద్ధి, ప్రజలే ముఖ్యం

సుపరిపాలనలో తొలి అడుగులో పాల్గొన్న మంత్రి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి

విశాలాంధ్ర-పార్వతీపురం: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రాష్ట్ర ప్రయోజనాలు ప్రజల యోగక్షేమాలనే రెండు కళ్ళుగా పాలన సాగిస్తున్నామని ఇది ప్రజలు కూడా గమనిస్తున్నారని ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీను అమలు చేసేందుకు కృషి చేస్తున్నామని ఇప్పటికే సూపర్ సిక్స్ లో కొన్ని హామీలు కార్యాచరణ రూపొందించామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి వీరాంజనేయులు స్వామి అన్నారు. 30 వార్డు, ఒకటో వార్డు లో సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే విజయ్ చంద్ర తో కలిసి ప్రతి గడపను సందర్శిస్తూ వార్డు ప్రజలతో మమేకమయ్యారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తి అయిన సందర్భంగా చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ప్రజల్లో విశేష స్పందన వస్తుందని పేర్కొన్నారు. వార్డు పరిధిలో వీధుల్లో తిరిగి ప్రజలను కలిసి వారి కష్టసుఖాలు, యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల అభిప్రాయాలను అడిగారు. భవిష్యత్తులో చేపట్టబోయే పనులు గురించి ప్రజల నుండి

సమాచారం సేకరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ గత ఏడాది కాలంలో పెన్షన్ పెంపు, తల్లికి వందనం, గ్యాస్ సబ్సిడీ ,అన్నా క్యాంటీన్ పునరుద్ధరణ ,నాణ్యమైన మధ్యాహ్న భోజనం, సన్న బియ్యం పంపిణీ వంటి ఎన్నో కార్యక్రమాలు అమలు చేసినట్లు వెల్లడించారు. త్వరలోనే మరిన్ని పథకాలు అమలు చేయనున్నట్లు తెలియజేశారు. నగరిలో ప్రజల ఖాతరు చేయకపోవడంతో మాజీ మంత్రి రోజా ఇక్కడికి వచ్చి తప్పుడు ప్రచారం చేస్తుందని విమర్శించారు. 154 నుంచి 11 సీట్లకు పరిమితం చేసిన వైసీపీలో పశ్చాత్తాపం లేదని వచ్చే ఎన్నికల్లో ఒక్క సీటు కూడా పార్టీ గెలవదని జోస్యం చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే విజయ్ చంద్ర మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి పాలన పట్ల ప్రజలందరూ ఎంతో సంతోషంగా ఉండాలని ప్రజల్లో గందరగోళం సృష్టించడానికి వైసిపి కుట్ర చేస్తూ ఉందని మండిపడ్డారు. గతంలో ఎన్నడు లేని విధంగా అభివృద్ధి సంక్షేమం రెండు కల్లుగా పాలన సాగుతోందని వెల్లడించారు. చంద్రబాబును చూసి అనేక ప్రైవేటు కంపెనీలు రాష్ట్రం వైపు దృష్టిసారించి దీనివల్ల ఉపాధి అవకాశాలు ఎంతో మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భాగంగా ప్రజలతో మమేకమవుతూ ముందుకు సాగారు.

నాణ్యతా ప్రమాణాలకు లోబడే బియ్యం సరఫరా

పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ కె.శ్రీనివాసులి

విశాలాంధ్ర-పార్వతీపురం: వీరఘట్టం మండలంలో గల జడ్పీహెచ్ బాల, బాలికల ఉన్నత పాఠశాలల్లోని బియ్యం నాణ్యతా ప్రమాణాలకు లోబడే వున్నాయని, పిల్లలు ఇష్టంగానే తింటున్నట్లు పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ కె.శ్రీనివాసు తెలిపారు. జూలై 7వ తేదీన ఒక దిన పత్రికలో ప్రచురించిన లిపండుగ పూట పురుగుల బియ్యమేనా?లి శీర్షికకు స్పందిస్తూ శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ అధ్వర్యంలో పిల్లలకు పౌష్టిక ఆహారం కలిగిన పోర్టిఫైడ్ సన్న బియ్యాన్ని గత నెల నుంచి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. గత నెల బియ్యంతో పాటు ఈ నెల బియ్యం కూడా కలిపి భద్రపరచడం వలన పురుగులు వ్యాపించడానికి కారణమని తెలిసిందన్నారు. సమస్య తెలిసిన వెంటనే వాటిని మార్చి కొత్త బియ్యం సరఫరా చేసినట్లు ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

బీమను బాధిత కుటుంబాలకు వర్తింప చేయాలి

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: గత ప్రభుత్వం అమలు చేసిన ప్రమాద బీమా పథకాన్ని నేటి కూటమి ప్రభుత్వం కూడా కొనసాగించాలని దీన్ని ఎత్తివేయడం మూలంగా ఎన్నో కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో రోడ్డున పడుతున్నారని సిపిఎం పార్టీ నాయకులు పి

రాము మండిపడ్డారు.గత వైసిపి ప్రభుత్వ హయాంలో మరణ బీమా పథకాన్ని కొనసాగించినందువలన ఏ కుటుంబంలో ఇంటి యజమాని మరణిస్తే ఆ కుటుంబానికి ఆదుకున్నట్లు ఈ బీమా పథకం నా కుటుంబానికి సహాయ పడేదని, కూటమి ప్రభుత్వము వచ్చినప్పుడు నుంచి అనగా జూన్ 30వ తారీఖున ఈ బీమా ని ఈ ప్రభుత్వం ఎత్తివేయడం జరిగింది అన్నారు. దీనివలన ఎంతోమంది బీమా రాక ఏ సహాయము లేక ఇబ్బంది పడుతున్నారు, పేదలైన వారు మరీ ఆర్థిక ఇబ్బంది పడుతున్నారు. రాష్ట్రములో ప్రతి ఒక వ్యక్తి ఇబ్బంది పడుతున్నారు కూటమి ప్రభుత్వం వెంటనే పరిస్థితులను గుర్తించి భీమాని అమలు చేయాలని డిమాండ్ చేశారు. భీమా ఎత్తివేయడం మూలంగా పేదలైన గిరిజన మహిళ తన భర్తను కోల్పోయి ఐదుగురు పిల్లలతో చాలా అవస్థలు పడుతున్నది, బాధిత పేద గిరిజన మహిళా మెల్లి క సరస్వతి నో శనివారం పరామర్శించి, వితంతు పెన్షన్ మంజూరు చేయాలని రాము కోరారు.

పాలిటెక్నిక్ కళాశాల తొలగించొద్దు..

కాంగ్రెస్ ఎస్టీ. సెల్ స్టేట్ చైర్మన్ నవ భరత్.

విశాలాంధ్ర-చింతపల్లి: స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో కొనసాగుతున్న సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో

చేరుటలేదనే సాకుతో సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం వారు రద్దు చేయడం సరికాదని అల్లూరి జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ స్టేట్ చైర్మన్ రీమల. నవ భరత్ అన్నారు. శనివారం స్థానిక పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్ని రంగాలలో వెనుకబడిన మన్య ప్రాంతంలో ఉన్న సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను రద్దు చేయడం సరికాదని, ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం ఉప సంహరించుకుని చింతపల్లిలోనే సేంద్రీయ వ్యవసాయ కళాశాలను యధావిధిగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలన్నారు ఎన్నో ఏళ్ళుగా గత ప్రభుత్వాలు ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఇటువంటి సంస్థలు స్థాపిస్తే ఇప్పుడున్న ప్రభుత్వ అధికారులు రకరకాల సాకులతో ఉన్న వాటిని తరలిస్తామనడం సరికాదన్నారు ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న ఇలాంటి ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ సంస్థలను తరలించకొనిపోవడం సరికాదని అన్నారు. ఇటీవల అల్లూరి జిల్లాను జిల్లా కలెక్టర్ సేంద్రీయ వ్యవసాయ సాగు జిల్లాగా ప్రకటించిన నేపథ్యంలో చింతపల్లిలో సేంద్రీయ వ్యసాయ పాలిటెక్నిక్ కళాశాల కొనసాగిస్తే పరిపాలన అధికారులు ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో చింతపల్లిలో సేంద్రీయ వ్యసాయ పాలిటెక్నిక్ కళాశాల కొనసాగేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు నాయకులు వంతల. గోపీనాథ్ రాష్ట్ర ఎస్టీ సెల్ కోఆర్డినేటర్. రామచంద్రరావు మండల ప్రెసిడెంట్. శెట్టి ప్రసాదు. అంతల బాబురావు. కొర్ర. రాంబాబు. వంతల. రాంబాబు కాంగ్రెస్ యువ నాయకులు పాల్గొన్నారు.